# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 29 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 332/ పేజీలు : 8 / వెల : రూ.5/-





దొంగ-పోలీస్.. 2024లో తెలుగు రాష్ట్రాల్లో నేరాల చిట్టా ఇది

# రాయలసీమ ఎవరి జాగీరు కాదు..

# అన్నీ సరిచేస్తా..!!

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు..

## గాలివీడు ఎంపీడీవో మీద దాడిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది



- స్వయంగా వెళ్లి అధికారిని పరామర్శించిన పవన్ కల్యాణ్..
- దాడి చేసిన వాళ్లకు వార్నింగ్..అందరి లెక్కలు సరిచేస్తామంటూ హెచ్చరిక
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని.. అహంకారం తగ్గిస్తాం..
- భయంలో ఉన్న ఆ కుటుంబానికి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు
- ఆ తర్వాత గాలివీడు ఎంపీడీవో ఆఫీసుకు పవన్ కల్యాణ్ వెళ్లారు
- ఇది వ్యక్తి మీద కాదు రాష్ట్ర యంత్రాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నాం
- 11 సీట్లు ఇచ్చినా వైసీపీకి అహంకారం తగ్గలేదంటూ పవన్ ఆగ్రహం వ్యక్తం
- వైసీపీ అహంకారం తగ్గించేవరకు వదిలిపెట్టమని.. దాడులు చేస్తామంటే ఉపేక్షించేది లేదు
- ఆఫీసులకు వచ్చి అధికారులపై దాడులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి
- అవసరమైతే రాయలసీమలోనే క్యాంప్ ఆఫీసు పెట్టుకుని.. అన్నీ సరిచేస్తా..: డిప్యూటీ సీఎం
- 9మంది పరారీలో ఉన్నారు.. పట్టుబడిన నిందితులకు కోర్టు 14 రోజుల రిమాండ్

గాలివీడు ఎంపీడీవో మీద దాడిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. స్వయంగా వెళ్లి అధికారిని పరామర్శించిన పవన్ కల్యాణ్.. దాడి చేసిన వాళ్లకు వార్నింగ్ ఇచ్చారు. అందరి లెక్కలు సరిచేస్తామంటూ హెచ్చరించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని.. అహంకారం తగ్గిస్తాం.. తోలుతీసి కూర్చోబెడతామని పేర్కొన్నారు.. శనివారం అన్నమయ్య జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. గాలివీడులో దాడికి గురై.. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎంపీడీవో జవహర్‌బాబును పవన్ పరామర్శించారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉందనేది ఆరా తీశారు. దాడి ఎందుకు జరిగింది. ఎవరెవరు అటాక్ చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. భయంలో ఉన్న ఆ కుటుంబానికి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత గాలివీడు ఎంపీడీవో ఆఫీసుకు పవన్ కల్యాణ్ వెళ్లారు. దాడి జరిగిన సమయంలో ఆఫీసులో ఉన్న సిబ్బందితో పవన్ మాట్లాడారు. దాడి ఘటనపై ఆరా తీశారు. ఇది వ్యక్తి మీద కాదు రాష్ట్ర యంత్రాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 11 సీట్లు ఇచ్చినా వైసీపీకి అహంకారం

..2వ పేజీలో



శనివారం అన్నమయ్య జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. గాలివీడులో దాడికి గురై.. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎంపీడీవో జవహర్‌బాబును పవన్ పరామర్శించారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉందనేది ఆరా తీశారు. దాడి ఎందుకు జరిగింది. ఎవరెవరు అటాక్ చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.



### ఫార్ములా ఈ-రేసు కేసు విచారణలో

# కీలక పరిణామం..!

కేటీఆర్‌కు ఈడీ నోటీసులు..!

గత BRS ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా E కార్ రేస్‌లో నిధుల దుర్వినియోగంపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసింది తెలంగాణ ఏసీబీ. అప్పటి మున్సిపల్ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా చేర్చింది. అలాగే ఐఏఎస్ అరవింద్ కుమార్‌ను ఏ2గా, HMDA మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ బిఎల్ఎన్ రెడ్డిని A3గా చేర్చింది ఏసీబీ.

ఫార్ములా ఈ-రేసు కేసు విచారణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, ఏసీబీ దూకుడు పెంచింది. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుకు ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 7న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. కేటీఆర్‌తోపాటు అప్పటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. అరవింద్ కుమార్ జనవరి 2న, బీఎల్ఎన్ రెడ్డి జనవరి 3న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ కేసు కింద ఈడీ విచారణ జరుపుతోంది. మరోవైపు ఫార్ములా ఈ రేసుపై విచారణలో ఏసీబీ దూకుడు ప్రదర్శిస్తోంది. ఫార్ములా -ఈపై విచారణ రాజకీయ కక్షసాధింపు అనడం అర్థరహితమంటోంది ACB. కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ ఖజానా దుర్వినియోగం అయిందని ఇందులో వివరించింది. ఏకపక్ష నిర్ణయం తీసుకొని చెల్లింపులు జరిగాయని కోర్టు దృష్టికి తెచ్చింది ఏసీబీ. ప్రభుత్వ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి 54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని ఆరోపణలతో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే..! రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుంగా ఏకపక్ష నిర్ణయం తీసుకుని చెల్లింపులు జరిగాయని కేసులో పేర్కొన్నారు. దీని వల్ల HMDAపై అదనంగా 8 కోట్ల

..2వ పేజీలో

# సెంచరీతో అదరగొట్టిన నితీష్ రెడ్డి..

## సీఎం చంద్రబాబు అభినందనలు

బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీ లో భాగంగా ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ వేదికగా భారత్ - ఆస్ట్రేలియాకు మధ్య జరుగుతున్న 4వ టెస్ట్ లో తెలుగు యువకుడు నితీష్ కుమార్ రెడ్డి సెంచరీతో అదరగొట్టాడు. ఆసిస్ గడ్డపై అతి పిన్న వయసులో సెంచిరీ చేసిన మూడో భారతీయ ఆటగాడిగా ఘనత సాధించాడు. 105 పరుగులతో అజేయంగా నిలిచి నాలుగో టెస్ట్‌లో భారత్‌ను ఓటమి అంచుల నుంచి గట్టెక్కించాడు. బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీ లో భాగంగా మెల్ బోర్న్ వేదికగా భారత్ - ఆస్ట్రేలియాకు మధ్య జరుగుతున్న 4వ టెస్ట్ లో తెలుగు యువకుడు నితీష్ కుమార్ రెడ్డి సెంచరీతో అదరగొట్టాడు. ఆసిస్ గడ్డపై అతి పిన్న వయసులో సెంచిరీ చేసిన మూడో భారతీయ ఆటగాడిగా




ఘనత సాధించాడు. నాలుగో టెస్ట్‌లో భారత్‌ను ఓటమి అంచుల నుంచి గట్టెక్కించాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీష్ రెడ్డి 105 పరుగులతో అజేయంగా నిలిచారు. ఈ నేపథ్యంలో నితీష్ రెడ్డిపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. భవిష్యత్తు లోను ఇలాగే మరిన్ని విజయాలు సాధించి, భారత జట్టుకు తద్వారా దేశానికీ కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటున్నామని అన్నారు. నితీష్ రెడ్డి సెంచరీ సాధించడం పట్ల సచిన్ టెండుల్కర్ సహా పలువురు క్రికెట్ దిగ్గజాలు, పలువురు రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు.



### రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా చేసి..

# ఆరోగ్య బీమా

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం

### ఒకే సంస్థ ద్వారా 108, 104 సర్వీసుల నిర్వహణ..

### రూ.4వేల చెల్లింపు యథాతథం..

రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి ఆరోగ్యబీమాను అమలుచేసే విధానానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా అమల్లోకి తేనున్న బీమా విధానం గురించి చర్చించారు.

**అమరావతి:** రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి ఆరోగ్యబీమాను అమలు చేసే విధానానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా అమల్లోకి తేనున్న

..2వ పేజీలో



### నరేంద్ర మోదీని కలిసిన

# వరల్డ్ చెస్ ఛాంపియన్ గుకేష్..

విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్న రెండో భారత ఆటగాడిగా గుకేశ్ హిస్టరీ క్రియేట్ చేశాడు. 18 ఏళ్ల వయస్సులో 18వ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించిన గుకేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.. కాగా.. గ్రాండ్‌మాస్టర్ డి గుకేష్ శనివారం తన కుటుంబంతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలిశారు.

..2వ పేజీలో

సూర్య
అవినీతిపై సూర్య అస్త్రం
జాతీయ తెలుగు దినపత్రిక



# రాయలసీమ ఎవరి జాగీరు కాదు..అన్నీ సరిచేస్తా..!!





**(మొదటిపేజి తరువాయి)** తగ్గలేదంటూ పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అహంకారం తగ్గించేవరకు వదిలిపెట్టమని.. దాడులు చేస్తామంటే ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. దాడికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదంటూ పవన్ హెచ్చరించారు. రాయలసీమ ఎవరి జాగీరు కాదు.. ముఠాలను పెట్టుకుని బెదిరిస్తే ఎవరూ భయపడరన్నారు. ఆఫీసులకు వచ్చి అధికారులపై దాడులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు పవన్ కల్యాణ్.. అవసరమైతే రాయలసీమలోనే క్యాంప్ ఆఫీసు పెట్టుకుని.. అన్నీ సరిచేస్తానన్నారు పవన్. ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి పద్ధతిగా మాట్లాడుతున్నాం.. ఇలాంటి చిల్లర పనులు చేస్తూ.. తమ సహనాన్ని పరీక్షించొద్దన్నారు డిప్యూటీ సీఎం పవన్. ఇదిలాఉంటే.. ఎంపీడీవోపై దాడి కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.. 9మంది పరారీలో ఉన్నారు.. పట్టుబడిన నిందితులకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

## రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా చేసి..
# ఆరోగ్య బీమా

**(మొదటిపేజి తరువాయి)** బీమా విధానం గురించి చర్చించారు. ఇలా విభజిస్తే కంపెనీల మధ్య పోటీ పెరిగి, ప్రీమియం తగ్గే అవకాశం ఉందని చర్చకు రాగా సీఎం అంగీకారం తెలిపారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది.

**ఒకే సంస్థ ద్వారా 108, 104 సర్వీసుల నిర్వహణ..** రాష్ట్రంలో అత్యవసర వైద్యం (108), సంచార వైద్యం (104) సర్వీసులను ఒకే సర్వీస్ ప్రొవైడర్‌తో అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు సీఎం ఆమోదం తెలిపారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఉన్నట్లే 104 అంబులెన్సుల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నీషియన్ నియామకంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌకర్యాన్ని మళ్లీ తీసుకొచ్చే విషయాన్ని అధికారులు సీఎంకు వివరించగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 108, 104 సర్వీసులకు విడివిడిగా ఆపరేటర్లు ఉండేవారు. 2020 తర్వాత కాల్‌సెంటర్‌తో కలిపి ముగ్గురు ఆపరేటర్ల ద్వారా సేవలు అందించారు. వీటి స్థానంలో కొత్త టెండర్ ద్వారా మూడు సేవలు సింగిల్ ఆపరేటర్ ద్వారా అందిస్తారు. 190 కొత్త అంబులెన్సుల కొనుగోలుకు రూ.60 కోట్ల వరకు ఖర్చవుతుంది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో చనిపోయిన వారి మృతదేహాలు తరలించేందుకు మహాప్రస్థానం వాహనాలను ఏర్పాటుచేసింది. ప్రస్తుతం ఉన్నవాటి కంటే అదనంగా మరో 58 వాహనాలను కొనాలన్న అంశంపై చర్చ జరగ్గా.. దానికీ సీఎం ఆమోదం తెలిపారని ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.

**రూ.4వేల చెల్లింపు యథాతథం..** 108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారు. వీరికి జీతంతో కలిపి అదనంగా గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.4వేలు చెల్లించేవారు. వైకాపా ప్రభుత్వం రూ.2వేలే ఇచ్చింది. దీన్ని తిరిగి పెంచి.. గతంలో ఇచ్చినట్లు రూ.4వేలు ఇస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న ఐఏఎస్ పోస్టుల భర్తీ గురించి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రస్తావించగా సీఎం సానుకూలంగా స్పందించారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఫార్ములా ఈ-రేసు కేసు విచారణలో
# కీలక పరిణామం..



**(మొదటిపేజి తరువాయి)** రూపాయల భారం పడిందని కోర్టుకు తెలిపింది ఏసీబీ. రెండో సెషన్‌కి సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా.. ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండానే అగ్రిమెంట్ చేసుకున్నారని ఏసీబీ ఆరోపించింది. మొదటి అగ్రిమెంట్‌లో ప్రభుత్వం కేవలం ట్రాక్ నిర్మాణంతో పాటు ఏర్పాట్లు చేసేలా ఉంది. ఇక రెండో సెషన్ అగ్రిమెంట్‌లో ఏర్పాట్లతో పాటు స్పాన్సర్ అమౌంట్ కూడా HMDA చెల్లించే విధంగా ఒప్పందం కుదిరింది. ఇది జరిగి ఉంటే ప్రభుత్వంపై మరో 600 కోట్ల రూపాయల భారం పడి ఉండేదని ACB వేసిన కౌంటర్ పిటిషన్‌లో వివరించింది. ఇక అంతకుముందు ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిగింది. అయితే కౌంటర్ దాఖలుకు ప్రభుత్వం సమయం కోరింది. దీంతో తదుపరి విచారణను వాయిదావేసింది హైకోర్టు. అప్పటి వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీచేసింది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1గా ఉన్నారు కేటీఆర్.

# డయాబెటిస్‌కు దివ్యౌషధం..

**ఉదయాన్నే ఓ గ్లాసు తాగితే దెబ్బకు షుగర్ కంట్రోల్ అవ్వాల్సిందే..**

ప్రస్తుత కాలంలో డయాబెటిస్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా లక్షలాది మంది దీని బారిన పడుతున్నారు.. మధుమేహంలో కొన్ని సందర్భాల్లో రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగితే ప్రమాదకరంగా మారుతుంది. అయితే.. బ్లడ్ షుగర్ లెవెల్ ను కంట్రోల్



చేయడానికి కొన్ని హెూం రెమెడీస్ అద్భుతంగా పనిచేస్తాయి.. ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించడం.. మంచి ఆహారం తీసుకోవడం చాలామంచిది.. అయితే.. ప్రస్తుత కాలంలో డయాబెటిస్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా లక్షలాది మంది దీని బారిన పడుతున్నారు.. మధుమేహంలో కొన్ని సందర్భాల్లో రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగితే ప్రమాదకరంగా మారుతుంది. అయితే.. బ్లడ్ షుగర్ లెవెల్ ను కంట్రోల్ చేయడానికి కొన్ని హెూం రెమెడీస్ అద్భుతంగా పనిచేస్తాయి.. అలాంటి వాటిలో బార్లీ ఒకటి.. బార్లీ గింజలను నానబెట్టి వాటి నీటిని తాగడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించడం.. మంచి ఆహారం తీసుకోవడం చాలామంచిది.. అయితే.. ప్రస్తుత కాలంలో డయాబెటిస్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి.. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా లక్షలాది మంది దీని బారిన పడుతున్నారు.. మధుమేహంలో కొన్ని సందర్భాల్లో రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగితే ప్రమాదకరంగా మారుతుంది. అయితే.. బ్లడ్ షుగర్ లెవెల్ ను కంట్రోల్ చేయడానికి కొన్ని హెూం రెమెడీస్ అద్భుతంగా పనిచేస్తాయి.. అలాంటి వాటిలో బార్లీ ఒకటి.. బార్లీ గింజలను నానబెట్టి వాటి నీటిని తాగడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మధుమేహం చాలా మందిని ప్రభావితం చేసే ప్రధాన ఆరోగ్య సమస్య. అయితే.. బార్లీ వాటర్ మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. ఈ రిఫ్రెష్ పానీయం సహజంగా గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. బార్లీలో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్త చక్కెర ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×ఎ%) నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, బార్లీ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. మధుమేహం చాలా మందిని ప్రభావితం చేసే ప్రధాన ఆరోగ్య సమస్య. అయితే.. బార్లీ వాటర్ మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. ఈ రిఫ్రెష్ పానీయం సహజంగా గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. బార్లీలో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్త చక్కెర ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×ఎ%) నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, బార్లీ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. బార్లీలో ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు బయోయాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనివల్ల రక్తంలో చక్కెర పరిమాణం అదుపులో ఉంటుంది. బార్లీలో ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు బయోయాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనివల్ల రక్తంలో చక్కెర పరిమాణం అదుపులో ఉంటుంది. బార్లీ వాటర్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. అతిగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది డయాబెటిస్ లో మేలు చేస్తుంది. బార్లీ వాటర్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. అతిగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది డయాబెటిస్ లో మేలు చేస్తుంది. ఉదయాన్నే బార్లీ వాటర్ తాగడం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. బరువు తగ్గడానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మూత్ర సమస్యలు సైతం తగ్గుతాయి.. ఉదయాన్నే బార్లీ వాటర్ తాగడం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. బరువు తగ్గడానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మూత్ర సమస్యలు సైతం తగ్గుతాయి.. దీని కోసం రెండు మూడు స్పూన్ ల బార్లీ గింజలను రాత్రి నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగాలి.. దీంతో పాటు ఆ గింజలను కూడా తినాలి.. అంతేకాకుండా.. బార్లీ గింజలను లేదా పొడిని నీటిలో వేసి మరగబెట్టి కూడా తాగవచ్చు.. ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. పలు వార్తా కథనాలు, నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే ఆరోగ్య నిపుణులను సంప్రదించండి.) దీని కోసం రెండు మూడు స్పూన్ ల బార్లీ గింజలను రాత్రి నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగాలి.. దీంతో పాటు ఆ గింజలను కూడా తినాలి.. అంతేకాకుండా.. బార్లీ గింజలను లేదా పొడిని నీటిలో వేసి మరగబెట్టి కూడా తాగవచ్చు.. ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. పలు వార్తా కథనాలు, నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే ఆరోగ్య నిపుణులను సంప్రదించండి.)

## నరేంద్ర మోదీని కలిసిన...
# వరల్డ్ చెస్ ఛాంపియన్ గుకేష్..

**విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్న రెండో భారత ఆటగాడిగా గుకేశ్ హిస్టరీ క్రియేట్ చేశాడు. 18 ఏళ్ల వయస్సులో 18వ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించిన గుకేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.. కాగా.. గ్రాండ్‌మాస్టర్ డి గుకేష్ శనివారం తన కుటుంబంతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలిశారు.**

భారత చెస్ యువ సంచలనం గ్రాండ్ మాస్టర్.. దొమ్మరాజు గుకేష్ వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్-2024 విశ్వ విజేతగా అవతరించిన విషయం తెలిసిందే.. ఇటీవల సింగపూర్ వేదికగా జరిగిన వరల్డ్ చెస్ ఛాంపియన్ ఫైనల్ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్, చైనాకు చెందిన డింగ్ లిరెన్‌ను చిత్తు చేసి టైటిల్ కైవసం చేసుకున్నాడు పద్దెనిమిదేళ్ల కుర్రాడు గుకేష్.. ఈ విజయంతో గుకేష్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్న రెండో భారత ఆటగాడిగా గుకేశ్ హిస్టరీ క్రియేట్ చేశాడు. 18 ఏళ్ల వయస్సులో 18వ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించిన గుకేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.. కాగా.. గ్రాండ్‌మాస్టర్ డి గుకేష్ శనివారం తన కుటుంబంతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అతి పిన్న వయసులోనే చారిత్రాత్మక ఘనత సాధించిన గుకేష్ ను ప్రధాని మోదీ స్వాగతించారు.. ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ టైటిల్‌ను గెలుచుకున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుకేష్, అతని కుటుంబస భ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు..



## దొంగ-పోలీస్.. 2024లో తెలుగు రాష్ట్రాల్లో నేరాల చిట్టా ఇది

తెలుగు రాష్ట్రాల్లో గత ఏడాదితో పోలిస్తే ఏ ఏ కేసులు పెరిగాయి? తెలంగాణా పెరిగి సైబర్ నేరాలు.. ఎపిలోనూ అదే పరిస్థితి. ఇప్పటికే నెంబర్స్ రిలీజ్ చేసిన ఇరు రాష్ట్రాల డిజిపి. పోటీగా గట్టిగా రికవరీలు చేస్తున్న పోలీసులు. కానీ, గోల్డెన్ అవరే కీలకం అంటూ పోలీసుల సూచన. ఎన్ని రకాల హెచ్చరికలు చేస్తున్నా కొత్త మార్గాలు అన్వేషిస్తున్నారు ఫ్రాడ్ గాళ్ళు.

మొత్తానికి.. ఏడాది చివరికి వచ్చేశాం. తీపి గుర్తులు, అందమైన జ్ఞాపకాలు చాలామందికి ఉంటాయ్. వాళ్లని ఆ ఆనందడోలికల్లో అలా ఉండనిద్దాం. కాని, కొందరి విషయంలో మానని గాయాలు, తలుచుకుంటేనే వణికిపోయేంత దారుణాలు జరిగి ఉంటాయి. వాటి గురించి మాట్లాడుకుందాం. విజయం వల్ల వచ్చే లాభాల కంటే ఓటమి నేర్పే పాఠాలే ఎక్కువన్నట్టు.. సమాజంలో జరుగుతున్న దారుణాలను ఓ కంటకనిపెడితేనే.. బహుశా అలాంటి పరిస్థితి మనకు రాకుండా జాగ్రత్తపడొచ్చు. అవగాహన కల్పించడం అంటే ఇదే. 'ఇదిగో ఫలానా చోట ఇలా నేరం జరిగింది.. రేప్పొద్దున మీకూ ఎదురైతే ఇలా స్పందించండి' అని చెప్పడమే అవేర్‌నెస్. పాము కాటు వేస్తే.. ఆ విషాన్ని విరిచేసే ఔషధం కూడా పాము విషమే. సో, నేరాల నుంచి, మోసాల నుంచి బయటపడాలంటే.. పర్టిక్యులర్‌గా కొన్ని నేరాల గురించి, అవి ఏ పరిస్థితుల్లో జరుగుతున్నాయో తెలుసుకుని తీరాలి. క్రైమ్ రేట్ ఎక్కడ ఎక్కువగా ఉందో అవగాహన పెంచుకోవాలి. 'దొంగలున్నారు జాగ్రత్త' అని బోర్డ్ పెడతారు. ఎవరు పెడతారు ఆ బోర్డు? ఇంకెవరు.. పోలీసులే..! దొంగలు ఉన్నారు అని తెలిసీ వారిని పట్టుకోకుండా.. అలా బోర్డులు పెడితే ఏం లాభం? ఈ డౌట్ చాలా మందికి వచ్చి ఉంటుంది కదా. సో, దీనికి సమాధానం ఏంటంటే.. నేరాలను అదుపు చేయడం అనేది ఆల్‌మోస్ట్ ఇంపాజిబుల్. ఓసారి గూగుల్ చేసి చూడండి. 'జీరో క్రైమ్ కంట్రీ' అని సెర్చ్ చేయండి. ఐస్‌లాండ్, న్యూజిలాండ్, ఐర్లాండ్.. ఇలాంటి దేశాల పేర్లు కనిపిస్తాయి మనకు. అలాగని అక్కడ నేరాలే ఉండవా అంటే.. 'తక్కువ' నేరాలు జరుగుతాయి అని రాసి ఉంటుంది. సో, ఈ భూమ్మీద నేరాలు జరగని ప్రాంతమే లేదు. ఈ భూమ్మీద పుట్టే ప్రతి మనిషికి.. మరో మనిషితో పోలికే లేని వేలిముద్రలు ఎలా పుట్టుకొస్తాయో.. నేరాలు కూడా అలాగే పుట్టుకొస్తాయి. ఎవరు, ఎలా, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు నేరం చేస్తారో ఊహించేంత టెక్నాలజీ, అలాంటి భవిష్యవాణి, వాళ్లను ఆపగలిగేంత శక్తి మన దగ్గర లేదు. సో, 'దొంగలున్నారు జాగ్రత్త' అని బోర్డ్ చూసి, ఎవరికి వాళ్లు అలర్ట్‌గా ఉండడం ఒక్కటే పరిష్కార మార్గం. సో, సమాధానం వచ్చేసిందనుకుంటా.. దొంగలుంటారని తెలిసినా వాళ్లని పట్టుకోకుండా ఎందుకని బోర్డ్ పెడతారో..! ఇక అసలు విషయానికొద్దాం. తెలంగాణలో.. పర్టిక్యులర్‌గా హైదరాబాద్‌లో.. ఈ ఏడాది జరిగిన క్రైమ్ రేట్ ఎంతో చూద్దాం. హైదరాబాద్-సైబరాబాద్-రాచకొండ.. ఈ మూడు కమిషనరేట్ల పరిధిలో జరిగిన నేరాలు-ఘోరాలే.. ఓవరాల్ హైదరాబాద్ క్రైమ్ రేట్. ముందుగా హైదరాబాద్ కమిషనరేట్. ఏడాది ప్రశాంతంగానే గడిచింది.. కాని, క్రైమ్ రేట్ పెరిగింది. ఇక్కడో విషయం గుర్తుంచుకోవాలి. నేరాలు పెరిగాయని ఎలా తెలుస్తుంది? %ఫీ×=% ఫైల్ అయితేనే కదా. అంటే.. కంప్లైంట్ ఇస్తేనే కదా. ఈ కంప్లైంట్ చేయాలనే అవగాహన బాగా పెరిగింది జనాల్లో. నిత్యం ఎక్కడో అక్కడ క్రైమ్ జరుగుతూనే ఉంటుంది. కాని, చాలా కేసులలో కంప్లైంట్స్ చేయరు. బట్.. జనాల్లో అవగాహన పెరుగుతున్న కొద్దీ, ఫ్రెండ్లీ పోలీసింగ్ కారణంగా జనాల్లో ధైర్యం వస్తున్నకొద్దీ.. నిర్భయంగా పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులు చేస్తున్నారు. అందుకే, ప్రతి ఏటా క్రైమ్ రేట్ పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు సపోజ్ హైదరాబాద్ కమిషనరేట్ పరిధినే తీసుకుంటే.. ఈ ఏడాది 35వేల 944 ఎఫ్ఐఆర్‌లు రిజిస్టర్ అయ్యాయి. గతేడాది కంటే 45 శాతం ఎఫ్ఐఆర్‌ల నమోదు పెరిగింది. హత్యలు 13 శాతం తగ్గడంతో పాటు హత్యాయత్నం కేసులు కూడా తగ్గాయి. బట్.. కిడ్నాప్ కేసులు 88 శాతం పెరిగాయి. సో, మహిళలు, ఆడపిల్లలు, పిల్లల విషయంలో కాస్త అప్రమత్తంగా ఉండడమే బెటర్ అని సూచిస్తోంది ఈ ఇయర్ డేటా. అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాల్సింది డిజిటల్ అరెస్టులు గురించి. ఇదీ సైబర్ నేరాల్లో ఒక భాగం. ఈ సైబర్ నేరాల గురించి కాసేపట్లో డిటైల్డ్‌గా చెప్పుకుందాం. ఇక ఈ ఏడాది ఆస్తులకు సంబంధించిన కేసులు 67 శాతం పెరిగాయి. మరీ ముఖ్యంగా రియల్ ఎస్టేట్ మోసాలు ఈ ఏడాది బాగా పెరిగాయి. డిపాజిట్ పేర్లతో, ప్రీ లాంచింగ్ ఆఫర్లతో జనాల్ని ముంచేశాయి కొన్ని రియల్ ఎస్టేట్ సంస్థలు. స్కీమ్స్‌లో, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడితే భారీ లాభాలు వస్తాయని మాయ చేసి కోట్లు దోచేశారు. ఒక్క సైబరాబాద్ పరిధిలోనే.. 3వేల కోట్లు, హైదరాబాద్ పరిధిలో వెయ్యి కోట్లు దోచేశారు. బాధాకరమైన విషయం ఏంటంటే.. పోలీసులు అరెస్ట్‌లైతే చేయగలుగుతున్నారు గానీ.. రికవరీ చేయలేకపోతున్నారు. దోచేసిన డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెట్టేస్తుండడంతో రికవరీ జరగడంలేదు. పైగా.. వాళ్లే బెయిల్ మీద బయటకు వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతున్నారు. సో, ఇప్పటికైనా ప్రీ లాంచింగ్ పేరు చెప్పి ఇల్లు కట్టిస్తామని చెబితే నమ్మకండి. అందమైన బ్రోచర్లు చూసి ఊరు పేరు లేని రియల్ ఎస్టేట్ సంస్థల దగ్గరికి వెళ్లకండి. చిన్న పెట్టుబడితో బోలెడు లాభాలు చూపిస్తామంటే.. నమ్మి బుట్టలో పడకండి. ఇక రాచకొండ పోలీస్ కమిషనరేట్. ఇక్కడ జరిగిన నేరాలు తక్కువ.. సైబర్ మోసాలు ఎక్కువ. లాస్ట్ ఇయర్‌తో కంపేర్ చేస్తే నేరాలు 4 శాతం పెరిగాయి. ఇక లైంగిక దాడులు 17 శాతం పెరిగాయి. సో, మహిళలు, ఆడపిల్లల విషయంలో కుటుంబం తరపు నుంచి కూడా కొన్ని జాగ్రత్తలు అవసరం. ఇక వరకట్న హత్యలు 13 శాతం, హత్యలు 11 శాతం, కిడ్నాప్‌లు 10 శాతం, భౌతిక దాడులకు సంబంధించి 9 శాతం కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. ఇక సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్. గతేడాదితో పోలిస్తే క్రైం రేట్ ఏకంగా 64 శాతం పెరిగింది. మొత్తం మూడు పోలీస్ కమిషనరేట్లలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే ఎక్కువ నేరాలు జరిగాయి. అయితే.. వీటిలో ఆస్తి గొడవలు, ఆర్థిక నేరాలు, సాధారణ దాడులే ఎక్కువ. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు చాలా ఎక్కువగా జరిగాయి. వరకట్న వేధింపుల కేసులు కూడా గతేడాదికంటే ఎక్కువగా నమోదయ్యాయి. తెలంగాణలో ఇలాంటి పరిస్థితి ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం నేరాలు తగ్గాయి. గతేడాదితో పోల్చితే.. ఓవరాల్ క్రైం రేట్ 5.2 శాతం తగ్గింది. కాని, మహిళలపై జరుగుతున్న దారుణాలు మాత్రం పెరిగాయి. ఏపీలో మహిళల హత్యలు ఏకంగా 20 శాతం పెరిగాయి. సో, రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా.. మహిళలు, ఆడపిల్లలే అత్యంత జాగ్రత్తగా ఉండడం అవసరం అని చెబుతున్నాయి ఈ రిపోర్ట్స్. తెలుగు రాష్ట్రాల డీజీపీలైనా, కమిషనరేట్ల పరిధిలోని సీపీలు అయినా.. ఒకే ఒక్క విషయంపై 'డేంజరస్' సిగ్నల్స్ పంపుతున్నారు. ఎంత కంట్రోల్ చేస్తున్నా.. పేట్రేగిపోతున్న ఓ క్రైమ్ గురించి పదేపదే హెచ్చరిస్తున్నారు. 'గోల్డెన్ అవర్' గురించి తెలుసా. ప్రమాదం జరిగిన గంటలో ఆస్పత్రికి తీసుకెళ్తే ప్రాణాలు నిలబడే ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయి. అలాగే.. నేరాల్లోనూ 'గోల్డెన్ అవర్' వచ్చేసింది. మరీ ముఖ్యంగా సైబర్ నేరాల్లో. ఈ సైబర్ నేరాల స్థాయి గురించి, తీవ్రత గురించి ఎంత చెప్పినా తక్కువే. సపోజ్.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధినే తీసుకుందాం. ఇక్కడ ఈ ఏడాది నమోదైన సైబర్ నేరాల సంఖ్య.. 4వేల 42. ప్రజల నుంచి అన్యాయంగా కాజేసిన సొమ్ము 296 కోట్ల రూపాయలు. అమాయకుల నుంచి 296 కోట్లు కాజేస్తే.. అందులోంచి రికవరీ చేసింది జస్ట్ 42 కోట్లు మాత్రమే. అంటే.. రోజుకు 11 మందిని నిలువునా మోసం చేసి, డబ్బు కాజేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో.. హైదరాబాద్‌లో.. అందులోనూ ఒక్క కమిషనరేట్ పరిధిలోనే రోజుకు 11 మంది మోసపోతుంటే.. ఇక హైదరాబాద్‌లో, తెలుగు రాష్ట్రాల్లో సైబర్ నేరాల తీవ్రత ఎంత ఉంటుందో ఊహించుకోండి. అందుకే.. డీజీపీల నుంచి సీపీల వరకు ప్రతి ఒక్కరూ డేంజర్ సిగ్నల్ పంపుతున్నది ఈ సైబర్ నేరాల గురించే. ఇక సైబరాబాద్ కమిషనరేట్ అయితే.. సైబర్ నేరాల్లో టాప్‌లో ఉంది. ఏకంగా 11వేల 914 మంది మోసపోయారు. ఈ ఏడాది నవంబర్ వరకు 793 కోట్ల రూపాయలు దోచేశారు. చాలా కేసుల్లో కేటుగాళ్లను పట్టుకున్నారు కూడా. కాని, 793 కోట్లు దోచేస్తే ఎంత రికవరీ అయిందో తెలుసా. 70 కోట్ల 46 లక్షల 11వేల 458 రూపాయలు. ఇక.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలు.. గతేడాదితో పోలిస్తే 57 శాతం పెరిగాయి. ఈ ఏడాదిలో 4వేల 458 కేసులు రిజిస్టర్ అయ్యాయి. నేరస్తుల ఖాతాల్లోని 23 కోట్లు మాత్రమే ఫ్రీజ్ చేయగలిగారు. మరో 22 కోట్ల రూపాయలు రిఫండ్ చేశారు. అందుకే, 'గోల్డెన్ అవర్' గురించి ప్రత్యేకంగా చెబుతున్నది. సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయామని తెలిసిన వెంటనే కంప్లైంట్ చేయడం మరిచిపోకూడదు. అలాగని డబ్బు పోగొట్టుకున్న గంటలోనే కంప్లైంట్ చేస్తే.. పోయిన సొమ్ము తిరిగొస్తుందన్న గ్యారెంటీ ఏం లేదు. వస్తే అదృష్టం.. అంతే. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైబర్ నేరాలు 34 శాతం పెరిగాయి. 916 మంది నుంచి ఒకవేయి 229 కోట్ల రూపాయలు కాజేశారు సైబర్ కేటుగాళు... మరి ఎంత రికవరీ అయింది అని అడగకండి.. ప్లీజ్. చెప్పుకోవడం కూడా అనవసరం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఆరు నెలల్లోనే ఫోన్ ద్వారా ఏకంగా 25వేల ఫిర్యాదులు అందాయి. అంటే.. రోజుకు 133 మంది తాము మోసపోయాం, డబ్బులు పోగొట్టుకున్నాం అంటూ కంప్లైంట్స్ చేశారు. ఇది కేవలం ఆరు నెలల డేటా మాత్రమే. దోపిడీలు, దొంగతనాలతో 80 కోట్లు పోగొట్టుకుంటే.. సైబర్ నేరాల్లో అంతకంటే ఎక్కువ పోగొట్టుకున్నారు. ఇది వరకు జేబులు కత్తిరించేవాళ్లు, బెదిరించి దారిదోపిడీలు చేసే వాళ్లు ఎక్కువగా ఉండేవాళ్లు. ఇప్పుడందరూ ఫోన్‌పేలకు అలవాటు పడడం, పోలీసుల రెక్కీ కూడా పెరగడంతో.. ఇంట్లో ఉంటున్న వారిని ఇంట్లోనే దోచేస్తున్నారు. జస్ట్ లింక్ పంపించడమో, ఓటీపీ చెప్పమనడమో, కేసులు నమోదయ్యాయని బెదిరించడమో.. ఇలాంటి పనులతో జస్ట్ ఫోన్ ద్వారానే వేల కోట్లు దోచేస్తున్నారు. ఈమధ్య డిజిటల్ అరెస్టులు విపరీతంగా పెరిగాయి. మీపై కేసు నమోదైంది.. అరెస్ట్ చేయకుండా ఉండాలంటే మేం చెప్పింది చేయాలంటూ దోచేస్తున్నారు. లేదా.. 'మీ అమ్మాయి లేదా అబ్బాయిని, లేదా ఫ్యామిలీలో ఒకరిని కిడ్నాప్ చేశామంటూ కాల్ చేసి, వాళ్లు చెప్పిన పని చేసేలా చేసి.. డబ్బు కాజేస్తున్నారు. ఆ లెక్కన.. సైబర్ నేరగాళ్లు ఒక్క తెలంగాణలో ఎంత దోచేశారో తెలుసా. అటుఇటుగా 2వేల కోట్ల రూపాయలు. చిన్నపాటి ప్రాజెక్టే కట్టేయొచ్చు ఆ డబ్బుతో. సైబర్ నేరాలపై ఎంత అవగాహన పెంచుతున్నారో.. అంతకంటే ఎక్కువ తెలివిమీరుతున్నారు మోసగాళ్లు. ఒకసారి ఈ నెంబర్స్ వినండి. సైబర్ నేరగాళ్లు తెలంగాణలో గతేడాది 778 కోట్లు లూటీ చేస్తే.. ఈ ఏడాది 1867 కోట్లు దోచేశారు. అంటే.. ఒకవేయి 88 కోట్లు లాస్ట్ ఇయర్ కంటే ఎక్కువ కాజేశారు. ఎలా మోసం చేస్తారు వీళ్లంతా అంటే.. ఆ పద్ధతులన్నీ చెప్పడానికి ఒక్క ఎపిసోడ్ సరిపోదు. పోలీసులు చెప్పిన దాని ప్రకారం.. ఇప్పటి వరకు తేలిన లెక్క ప్రకారం.. 34 పద్ధతుల్లో అమాయకులను బోల్తా కొట్టించారు. రాబోయే రోజుల్లో సరికొత్త పద్ధతుల్లో మోసం చేస్తారు.

## వైసీపీ విద్యుత్ ధర్నాపై మండిపడ్డ
# ఆలూరు టీడీపీ ఇంచార్జి వీరభద్ర గౌడ

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 28సూర్య న్యూస్:** నియోజకవర్గ కేంద్రంలోని ఆలూరు మండలం కేంద్రంలో టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆలూరు ఇంచార్జి




వీరభద్ర గౌడ మాట్లాడుతూ నిన్నటిరోజు విద్యుత్ ఛార్జీలపై వైసీపీ ధర్నా చేయడం, సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వంలోనే జగన్ మోహన్ రెడ్డి 2022 – 2023లోనే 4సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరిచారు.ఇప్పుడు ప్రజల సమస్యలపై పోరాడానికి ఎటువంటి తావు లేకుండా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని వీరభద్ర గౌడ ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో విండ్ ఎనర్జీ మరియు సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ప్రజలకి తక్కువ ధరలతో విద్యుత్ సరఫరా చేస్తామని ఆలూరు టీడీపీ ఇంచార్జి వీరభద్ర గౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, మరియు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, బీవీజీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా మరియు కూల్ డ్రింక్ షాపులను తనిఖీ చేసిన
# తూనికలు కొలతల శాఖ అధికారి

**హిందూపురం డిసెంబర్28 సూర్య న్యూస్** హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల కేంద్రంలో శనివారం తూనికలు కొలతల అధికారి శివశంకర్ లేపాక్షి మండల



కేంద్రంలోని కిరణా మరియు కూల్ డ్రింక్ షాపులను షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ, ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అధిక ధరలకు ఎవరైనా కిరాణా మరియు కూల్ డ్రింక్ ,ఐస్క్రీమ్ లను విక్రయించినట్లయితే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోబడునుఅని ఆయన హెచ్చరించారు. శనివారం రోజు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి జటాయు తీన్ పార్క్ లో నిర్వహిస్తున్న కూల్ డ్రింక్ షాపులు, ఐస్ క్రీములు, చెరుకు రసము, తదితర కిరణా షాపులు తనిఖీ చేసి ప్రతి వస్తువు పై ఐదు రూపాయలు అదనంగా వసూలు చేయడం గమనించిన ఇన్స్పెక్టర్ సంబంధిత యజమానిని పిలిచి నీకు ఎన్ని మాటలు హెచ్చరించినా నీ పద్ధతి మార్చుకోవడం లేదని నీపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది అని ఆయన షాపు నిర్వాకుడికి హెచ్చరించాడు. లేదు సార్ ఇక భవిష్యత్తులో అలా చేయనని షాపు యజమాని విన్నవించుకున్నాడు.

## ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలు
# జయప్రదం చేయండి

**దేవనకొండ డిసెంబర్ 28 సూర్య న్యూస్:** ఏఐవైఎఫ్ జిల్లా 16వ మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి సి. రమేష్, మండల అధ్యక్ష,



కార్యదర్శులు బి. రవికుమార్, రామాంజనేయులు తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. జిల్లా సమగ్ర అభివృద్ధికై, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందన్నారు. స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ ను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ నందు ప్రారంభం కాబోతున్న నూతన పరిశ్రమల్లో స్థానిక యువతకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి చూపించాలన్నారు. వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సై, కానిస్టేబుల్ గ్రూప్ వన్, టు నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు రాహుల్, నరేష్, మహబూబ్బాషా, భాస్కర్, నరసింహులు, అశోక్, రమేష్, మద్దిలేటి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావం

**హిందూపురం డిసెంబర్ 28సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఐటిఐ లో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ సందర్భంగాశనివారం ఎస్ఎఫ్ఐ జండా ఆవిష్కరణ చేయడం




జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్రంలో అధ్యాయనం పోరాటం నినాదంతో డిసెంబర్ 28,29, 30, 31 వ తేదీలలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, ఆశయాలతో అందరికీ ఉచితమైన విద్యని ప్రభుత్వాలు అందించాలని చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్లతో ఏర్పడింది. ఆనాటి నుంచి నేటి వరకు అనేక నిర్బంధాలను కేసులను ఎదుర్కొని విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఎన్నో పోరాటాలు నిర్వహించింది అని అన్నారు రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వ విద్యను నిర్వర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యా ప్రవేటీకరణకు, కార్పొరేటీకరణ కు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పోరాటాలుపెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, పవన్,హుసేన్ అఫ్రిద్, హుస్సేన్,మంజునాథ్, మూర్తి,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలం ఎంజాయ్మెంట్ మాదే... ఆన్లైన్లో ఉండే పేరు మాత్రం మాది కాదు..!

### తప్పుల తడకగా ఆన్లైన్ వన్ బి అడంగల్ లో మార్పులు చేర్పులు..!..రెవిన్యూ సిబ్బంది చేసిన పనితో రోధిస్తున్న మహిళా రైతు...!

**హొలగుంద డిసెంబర్ 28 సూర్య న్యూస్:** రెవెన్యూ అధికారులు శుభం తెలియని అమాయకుల రైతుల వివరాలను ఆన్లైన్ నందు మార్పులు చేర్పులు చేయటంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఈ సందర్భంగా శనివారం ఓ మహిళా రైతు తన పొలాన్ని రెవిన్యూ అధికారులు తన ప్రోద్భలం ఏమీ లేకుండానే నాలుగు రోజుల క్రితం అడంగల్ ను మార్చారని దీనిపై అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని కన్నీటి పర్యంతమయ్యారు. అయితే ఆ మహిళా రైతుకు తెదేపా నాయకులు ఎస్. పంపాపతి,ఎర్రిస్వామి మరియు సిపిఎం వెంకటేష్ తదితరులు తోడై జరిగిన విషయాన్ని తెలుసుకుని అధికారులను గట్టిగా నిలదీశారు. దీంతో అధికారులు నాకు సంబంధం లేదు ...నాకేమీ సంబంధం లేదంటూ ఒకరినొకరు చెప్పటంతో అసలు కథ బయటపడింది. దీంతో స్థానిక డిటి నిజాముద్దీన్ వివరణ కోరగా సదరు పొలం ఎక్కడికి వెళ్లలేదని ఎంజాయ్ ఆ మహిళా రైతే ఉన్నారని అయితే అదే సర్వే నంబర్లు మరొకరు మరికొంత పొలాన్ని సాగు చేసుకుంటున్నారని వారి పేర్లను ఆన్లైన్ లో ఎక్కించేటప్పుడు ఇలాంటి తప్పిదం జరిగి ఉండవచ్చునని ఆయన అన్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎలాంటి





ఆధారం లేని ఆ మహిళా రైతుకు ఎవరు న్యాయం చేస్తారని రెవెన్యూ అధికారులను పార్టీలకతీతంగా నాయకులు నిలదీశారు. దీంతో సదరు డిటి నిజాముద్దీన్ తహసిల్దారు తో ఈ విషయమై చర్చించి పరిశీలన జరిపి, అసలు తప్పిదం ఎక్కడ జరిగింది వీఆర్వో వాటిని ఎలా మార్చారు దస్త్రాలను పరిశీలించి, అమాయక మహిళా రైతుకు న్యాయం చేస్తామని చెప్పటంతో వారు మహిళా రైతు తో సహా రెవిన్యూ అధికారులకు నాలుగు రోజుల సమయం ఇచ్చి వెనుతిరిగారు. అయితే రెవెన్యూ కార్యాలయంలో ఇలాంటి మార్పులు చేర్పులు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి వెనుక ఉన్న వారెవరో వారిని సైతం పట్టి లబ్ధిదారులకు న్యాయం చేకూరేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ఇలా జరగని పక్షాన బాధితులతో కలిసి త్వరలోనే కార్యాలయం బయట ధర్నాకు దిగుతామని అధికారుల తీరుపై నాయకులు హెచ్చరించారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంతకు...
# కృతజ్ఞతలు తెలియజేసిన సంధ్యారాణి

**అనంతపురం డిసెంబర్ 28సూర్య న్యూస్** వైసిపి అంగన్వాడీ విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన సంధ్యారాణితో పాటు పలువురు శెట్టూరు మండల



నాయకులు శనివారం వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అంతేకాకుండా అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అనంత తెలియజేశారు.

## పులివెందుల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పట్ల
# ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఫైర్ నిరసనగా ధర్నా

**పులివెందుల డిసెంబర్ 28 సూర్య న్యూస్:** పులివెందుల మున్సిపల్ అధికారులు ఈరోజు ఏర్పాటుచేసిన కౌన్సిల్ సమావేశానికి సమయానికి రాకపోవడం, కౌన్సిలర్లు కూడా సమయానికి హాజరు కాకపోవడం



పట్ల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందుకు నిరసనగా మున్సిపల్ కార్యాలయ భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. సమయం 11:00 కావస్తున్న అధికారులు, కౌన్సిలర్లు ఎవరూ మీటింగ్ కు హాజరు కావకపోవడంతో సమావేశాన్ని బాయ్ కట్ చేయడం జరిగిందనీ ఎమ్మెల్సీ వెల్లడించారు.

# సీసీ రోడ్డు ఏర్పాటుతో ప్రజల్లో హర్షం


**హొళగుంద డిసెంబర్ 28సూర్య న్యూస్:** మండలంలోని గజ్జెహళ్లి గ్రామంలో బీసీ కాలనీలో వన్నూర్ సాహెబ్ దర్గా నుండి బంద్రాళ్ రస్తా వరకు సీసీ రోడ్డు వేయడం



గ్రామస్థులు హర్షించదగ్గ విషయమని ప్రజలు అన్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ ఎ.నాగమ్మ పంచాయతీ ఎన్నికల్లో మాట ఇచ్చిన మేరకు గెలిచిన తరువాత వన్నూర్ సాహెబ్ దర్గా దగ్గర సీసీ రోడ్డు వేస్తామని, ఇచ్చిన మాట రోడ్డు వేసి ప్రజల్లో మాట నిలబెట్టుకున్నామన్నారు. మాట ఇవ్వడమే కాకుండా ఇచ్చిన మాట కోసం గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజల కోసం తాము ఎలప్పుడు సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరి,సర్పంచ్ తనయుడు గిరిమల్ల, నాయకులు పూజారి రామలింగ,బీజేపీ రామలింగ, జనసేన హరుణ్ బాషా, నాగిరెడ్డి,దాసరి రామ భీమలింగప్ప,రంగప్ప,జగప్పాచారి,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వ్యవసాయ కష్టాలు

**పులివెందుల డిసెంబర్ 28 సూర్య న్యూస్:** తక్కువ పంట దిగుబడి , వ్యవసాయోత్పత్తుల హెచ్చుతగ్గుల ధరలు , అధిక ఇన్పుట్ ఖర్చులు రుణభారం మరియు రుణాలు, మార్కెట్లు మరియు మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల రైతులు మరియు గ్రామీణ వర్గాలు ఎదుర్కొంటున్న ఆర్థిక , రాజకీయ మరియు సామాజిక సవాళ్లను వ్యవసాయ సంక్షోభం సూచిస్తుంది. భారతదేశంలో



రైతులు1990వ దశకంలో దేశంలో రైతు ఆత్మహత్యల తరంగం సంభవించినప్పుడు "వ్యవసాయ కష్టాలు" అనే పదం భారతదేశంలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఆత్మహత్యలకు కారణం సరిపోని రుణాలు, పేలవమైన మార్కెట్ పరిస్థితులు మరియు రుణభారానికి దారితీసిన సాంకేతికత సరిపోకపోవడం వంటి వివిధ కారణాల వల్ల జరిగింది. 2020%–%2021 భారత రైతుల నిరసనలో , వ్యవసాయ బిల్లులకు వ్యతిరేకంగా భారతదేశంలో రైతులు తమ జీవనోపాధిని దెబ్బతీస్తారని వారు పేర్కొన్న నిరసనల కారణంగా వ్యవసాయ సంక్షోభం సమస్య మళ్లీ దృష్టిని ఆకర్షించింది. నిరసనలు భారతదేశంలో రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలైన తక్కువ ఆదాయం, మార్కెట్ యాక్సెస్ లేకపోవడం మరియు మధ్యవర్తులపై ఆధారపడటం వంటి వాటిని హైలైట్ చేశాయి. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు భారతదేశంలో కొనసాగుతున్న వ్యవసాయ సంక్షోభానికి దోహదం చేశాయి.వ్యవసాయ సంక్షోభం భారతదేశానికి మాత్రమే పరిమితం కాదు, ఇది ప్రపంచ దృగ్విషయం. అనేక దేశాలలో, చిన్న-స్థాయి రైతులు వనరులకు అందుబాటులో లేకపోవడం, తక్కువ దిగుబడి మరియు అస్థిర మార్కెట్లు వంటి సవాళ్లను ఎదుర్కొంటారు.

## దళిత ఎంపీడీవో పై దాడిని తీవ్రంగా ఖండించిన
# జనసేన పార్టీ మండల నాయకుడు రంగేపల్లి నాగరాజు

**సోమందేపల్లి డిసెంబర్ 28 సూర్య న్యూస్** అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీఓ దళిత కూలానికి చెందిన జవహర్ బాబుపై వైసీపీ పార్టీ నేత సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు



కూలం పేరుతో దూషించి దాడి చేసి గాయపరిచిన సంఘటనను తీవ్రంగా ఖండించిన శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల జనసేన పార్టీ నాయకుడు రంగేపల్లి నాగరాజు,అయన మాట్లాడుతూ ఉద్యోగులతో పనిచేయించుకోవడం నాయకులకు ప్రజలకు హక్కు అని అయితే ఒక వేళ అధికారి పని చేయకపోతే పై అధికారులకు పిర్యాదు చేయాలి,అంతే కానీ ఇలా కులం పేరుతో దుషించి అతని పైన దాడి చెయ్యడం సమంజసం కాదని,వైసిపి పార్టీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినప్పటికీ వైసిపి పార్టీలోని కొందరు నాయకులు ఇలా అధికారుల మీద దాడి చేయడం దారుణం అలాంటి వారిపైన ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని చర్యలు తీసుకోవాలని జనసేన మండల నాయకులు రంగేపల్లి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# కడప రిమ్స్ వద్ద అభిమానులకు పవన్ అభివాదం

**కడప డిసెంబర్ 28 సూర్య న్యూస్:** కడప జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్ వద్ద కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వస్తున్నాడు అని తెలియడంతో ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు కార్యక్రమం ముగించుకుని



తిరిగి వెళుతున్న క్రమంలో అభిమానులకు ఆయనకు దారిన పొడవున అభివాదం చేస్తూ ముందు కదిలారు. తమ అభిమానం నటుడిని చూసి ఆనందంలో అభిమానులు కేరింతలు కొట్టారు అభిమానులకు అదుపు చేసేందుకు పోలీసులు, బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వివిధ ప్రమాదాల్లో జనసేన క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు పంపిణీ

### మధురపూడి విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల

### గజమాలతో ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ







**తూర్పుగోదావరి/ కోరుకొండ డిసెంబర్ 28 సూర్య న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రమాదాల్లో బాధితులైన జనసేన క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు పంపిణీ కార్యక్రమం నిమిత్తం రాజమండ్రి మధురపూడి విమానాశ్రయానికి విచ్చేసిన జనసేన పార్టీ పిఏసి చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి గజమాలతో ఘన స్వాగతం పలికిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ , బత్తుల వెంకటలక్ష్మి, యువజన నాయకులు తోట పవన్ కుమార్ తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల స్ఫూర్తితో విద్య ఉపాధికై

# ఉద్యమిద్దాం - ఎస్ఎఫ్ఐ

**ఆలూరు డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విద్యార్థి ఉద్యమ వేగు చుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా



ఆలూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ జెండా ను మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మైన ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు ఉమేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తి, భగత్సింగ్ వారసత్వంతో భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యయనం, పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిందని. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలకై అలుపెరుగని పోరాట పయనంలో 54 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అందరికీ నాణ్యమైన విద్య ఉపాధి అందాలని కోరుతున్నది. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్న విద్య అందని ద్రాక్షాగా మారింది. ప్రస్తుతం సమాజంలో ఎన్ని అసమానతలు అంతరాలు ఉన్నాయో అన్నింటిని నేటి విద్యారంగం కళ్ళకు కట్టినట్టు చూపిస్తుంది. విద్యపై ప్రభుత్వాలు తమ భాధ్యతను మరిచి కార్పోరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. ప్రభుత్వ విద్యపై సవతి తల్లి ప్రేమను కురిపిస్తున్నారు. విద్యాదాతల ఆశయాలకు ప్రతిరూపాలైన ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రైవేటుపరానికి ఉసిగోల్పారు. వాటి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దశలవారీ పోరాటాలను నిర్వహించాం. వసతి గృహాల విద్యార్థుల సమ్యలపై కృషి చేస్తున్నది. డిగ్రీలో వచ్చిన మేజర్, మైనర్ రద్దుకై పోరాటాన్ని కొనసాగిస్తున్నది. జాతీయ విద్యా విధానంతో జరుగుతున్న విద్యా వ్యాపారం, చరిత్ర ధ్వసం, కేంద్ర ఆధిపత్యంపై నిలదీస్తున్నది. పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుండి పని చేస్తున్నది. కరోనా విపత్తు సమయంలో ముందుండి సేవాలందిచారు. మహనీయుల జయంతులు, వర్ధంతులు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. విద్యార్థుల్లో పెరుగుతున్న డ్రగ్స్ కి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేస్తుంది. ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిన భాధ్యతను గుర్తుచేస్తుంది. మోడల్ పరీక్షలు, కోచింగ్ సెంటర్లు, ఉచిత ట్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు సేవలను అందిస్తుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గిరి మూర్తి, మండల నాయకులు నీలకంఠ నాయక్,బసవరాజ్, మణి,రవి నాయక్,డాకేనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా జయంతి సందర్బంగా

# ఘనంగా నివాళులు

**జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ**

**ప్రొద్దుటూరు డిసెంబర్ 29 సూర్య న్యూస్** స్థానిక కార్యాలయం లో జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళలు అర్పించిన నారు. ఈ




సందర్బంగా అయన మాట్లాడుతు ఉప్పు ఉక్కు వరకు కర్మ గారాలు నియమించి ఎందరికో నిరోధ్యగా సమస్య ను తీర్చడం తో పాటు, దేశం ఆర్థిక అభివృద్ధి కి ఎనలేని కృషి చేస్తూ భారతదేశ సేవ కోసమే భారతదేశంలో జన్మించినటువంటి భారతీయ ముద్దుబిడ్డఅన్ని కరోనా కష్టకాలంలో భారతీయ ప్రజల కోసం నా యావధాస్థి ఇవ్వడానికి అయినా సిద్ధం అన్ని ప్రకటించిన గొప్ప మహనీయులు అన్ని పేర్కొన్నారు. అటువంటి మహనీయుడికి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బాలాజీ, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు కులగణన నమోదు చేసిన వారిని

# కఠినంగా శిక్షించాలి


**హొళగుంద డిసెంబర్ 28 సూర్య న్యూస్:** మండలంలో తప్పుడు కులగణన నమోదు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కెంచప్ప,



ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ మెంబర్లు రామలింగలు అన్నారు. ఈ సందర్భంగా గజ్జహల్లి గ్రామంలోని సచివాలయంలో సచివాలయ ఉద్యోగికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వారు సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ కులగణనలో భాగంగా గతంలో మాదాసి, మాదారి కురువ అనే కురువలు ఎస్సీలుగా పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందనీ,ఇలాంటి తప్పుడు కులాన్ని నమోదు చేసినా, చేయించిన వారిపై క్రిమినల్ కేసుతో పాటు వారికి కులగణన సర్వేలో ఎస్సీలుగా నమోదు చేసుకున్న సర్వేలలో వారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మూకమ్మ,పతి, నాగ, దానప్ప, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలకు చక్కటి పరిష్కారం రెవిన్యూ సదస్సు

**హొలగుంద డిసెంబర్ 28 సూర్య న్యూస్** రైతులకు నెలకొన్న సమస్యలను చక్కగా పరిష్కరించుకోవడం కోసమే రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని





తహసిల్దారు కే సతీష్ అన్నారు ఈ సందర్భంగా శనివారం ఆయన మండలంలోని హెన్నూరు గ్రామంలో వీఆర్వో సురాంజనేయులు, మరియు సర్పంచ్ భర్త జి నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలోని రైతులకు నెలకొన్న భూ సమస్యలైన వన్ బి అడంగల్ మార్పు చేర్పులు, మరియు ఇతర సమస్యల పట్ల గ్రామంలోని రైతులు రెవెన్యూ సదస్సు ద్వారా తమ వినతులను అందించారు. వాటిని పరిశీలించి రైతులకు నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తహసిల్దారు సతీష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కాళింగప్ప, సర్వేయర్ నాగరాజు, గ్రామస్తులు రాము, మిక్కిలినేని శ్రీనివాసులు, కాలింగ ,వలి తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న దేవాదయ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ**

**వేలాదిగా తరలివచ్చి దర్శించుకున్న వెంకన్న భక్తులు**







**ఆత్రేయపురం డిశంబర్ 28సూర్య న్యూస్ :** దిన దిన అభివృద్ధి చెందుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని దేవదయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ అన్నారు. ఏడు శనివారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవముగా పిలవబడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని శనివారం వేలాదిగా తరలివచ్చి భక్తులు దర్శించుకున్నారు. అలాగే దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించగా, ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేశారు. అలాగే కమిషనర్ సత్యనారాయణ ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీసి ఆలయ అభివృద్ధి విషయాలపై డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యధిక భక్తులు దర్శించుకుంటున్న ఆలయాల్లో వాడపల్లి దేవస్థానం ఒకటని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడం, ఈ ఆలయానికి వచ్చిన భక్తులకు కొన్ని సౌకర్యాలు లేకపోవడం చాలా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. త్వరలోనే ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా,చూస్తామని దర్శనం మరింత వీలుగా అయ్యేటట్లు చేస్తామన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ముందుగా


# న్యూ ఇయర్ వేడుకలు

**చల్లపల్లి డిసెంబర్ 28సూర్య న్యూస్ :** మొవ్వ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం రామానగరం లో అంగన్వాడి నెంబర్ 10 లో ముందుగా న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు లక్ష్మీపురం సెక్టార్ పరిధిలోని రామానగరం పుచ్చగడ్డ సాలిపేట లక్ష్మీపురం చింతలమాడ నూకల వారి పాలెం మంగళాపురం మాజేరు వక్కల గడ్డ పాగోలు అంగన్వాడీ కేంద్రాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఏర్పాటు చేసిన కేకును ఐసిడిఎస్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ కట్ చేసి అందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు ముందుగా తెలిపారు ఈ సందర్భంగా విశ్రాంతమ్మ మాట్లాడుతూ 2024లో విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమాలను తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి అందరూ అభిమానాలు పొందాలని సూచించారు రాబోయే 2025 లో కూడా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు అందరూ వారి వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని మరెన్నో ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని కోరారు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి అండగా నిలిచిన

# తెదేపా నేతలు

**సింహాద్రిపురం డిసెంబర్ 28 సూర్య న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రైతు కుటుంబ సభ్యుల ఆత్మహత్యలు కడపజిల్లా,పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం



మండలంలోని దిద్దేకుంట గ్రామంలో నిన్న రాత్రి ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబ సభ్యుల,మృతదేహాలను పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తో కలిసి చూసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె మండల పరిశీలకుడు టీడీపీ సీనియర్ నేత రఘునాథరెడ్డి ఈ సందర్భంగా కడపజిల్లా కలెక్టర్ ప్రభుత్వం తరుపున ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విన్నవించిన మారెడ్డి జోగిరెడ్డి రఘునాథరెడ్డి తదితరులు ఉన్నారు.

## కర్రసాము నైపుణ్యంతో పథకం సాధించిన

# మచిలీపట్నం బాలిక

**మచిలీపట్నం డిసెంబర్ 28సూర్య న్యూస్ :** ఇటీవల నెల్లూరు జిల్లాలో ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మొదటి జాతీయ కర్రసాము యుద్ధం, కళా ఛాంపియన్ షిప్ 2024 ఆటల్లో పాల్గొని తన ప్రత్యేక ప్రతిభను కనపరిచి రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంచి గుర్తింపును





తెచ్చుకుంది. సబ్ జూనియర్ బాలికల విభాగంలో విశ్వనాథపల్లి శ్రావణి ( 14 ) రెండు బంగారు పతకాలు ఒక కాంస్య పతాకాన్నిసాధించింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ఉన్నత పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని విశ్వనాథపల్లి శ్రావణి వేగంగా కర్ర తిప్పుతూ వీక్షకులు కనురెప్ప వాల్చకుండా చేస్తుంది. చదువుతో పాటు కర్రసాములో ప్రతిభ కనపరుస్తున్నఈ బాలిక జూడో, టైక్వాండో తదితర మార్షల్ ఆర్ట్స్ జాతీయ స్థాయి పోటీలలో సైతం పతకాలు సాధిస్తూ పలువురి ప్రశంసలు అందుకొంది. మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధి లోని 12 వ డివిజన్( జనశక్తి నగర్ ) లో మత్స్యకార సామాజికవర్గానికి చెందిన విశ్వనాథపల్లి శ్రావణి మధ్యతరగతి కుటుంబంలో జన్మించి మట్టిలో మాణిక్యం మాదిరిగా పలు క్రీడల్లో తళుక్కుమంటోంది. ఆ బాలిక తండ్రి విశ్వనాథపల్లి శరత్ కు ముగ్గురు ఆడపిల్లలు అందరిని శ్రద్ధగా చదివిస్తున్నారు. శ్రావణి ఆయనకు చిన్న కుమార్తె శరత్ పోర్టు రోడ్డులో పైలాన్ పార్కు సమీపంలో ఒక చిన్న బడ్డీకొట్టులో మొబైల్ రిపేర్ షాప్ నిర్వహిస్తూ కుటుంబ భారాన్ని భరిస్తూ పెద్ద కుమార్తె శ్రావణీను ప్రోత్సహిస్తుంటారు. తండ్రి నమ్మకాన్ని నిలబెడుతూ శ్రావణి ప్రతి ఆటలపోటీల్లో తన విశేష ప్రతిభను కనబరుస్తుంది. ఇటీవల నెల్లూరు జిల్లాలో ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మొదటి జాతీయ కర్రసాము యుద్ధం, కళా ఛాంపియన్ షిప్ 2024 ఆటల్లో పాల్గొని తన ప్రత్యేక ప్రతిభను కనపరిచి గుర్తింపును తెచ్చుకుంది. సబ్ జూనియర్ బాలికల విభాగంలో విశ్వనాథపల్లి శ్రావణి రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతాకాన్ని సాధించింది. కర్రసాము పట్ల ప్రస్తుతం బాలికలు,యువతుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు కర్ర సాము దోహదపడుతుందని మరుగున పడిపోయిన ప్రాచీన యుద్ధకళను తిరిగి బతికించడానికి, భావితరాలకు ఆత్మరక్షణపై తర్ఫీదు ఇవ్వడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు ఎంతో దోహదపడుతుందని శ్రావణి కు కర్ర సాములో శిక్షణ ఇచ్చిన శ్రీ వెంకటేశ్వర అరవింద్ టైక్వాండో అకాడమీ కోచ్ తోట అరవింద్ పేర్కొన్నారు. ప్రభుత్వం విశ్వనాథపల్లి శ్రావణి వంటి బాలికను క్రీడాపరంగా మరింతగా ప్రోత్సహిస్తే, విశ్వనాథపల్లి శ్రావణి అంతర్జాతీయ స్థాయిలో మన ప్రాంత కీర్తిని వ్యాపింప చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

## ముక్కు పిండి అధికంగా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న...

# పంచాయతీ కాంట్రాక్టర్..!

**హిందూపురం డిసెంబర్ 28 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి మండల కేంద్రంలో కాంట్రాక్టర్ ముక్కు పిండి అధిక పార్కింగ్ ఫీజ్ వసూలు చేయడం ఏమిటని యాత్రికులు, స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు చక్కని ఉదాహరణ శనివారం రోజు సత్యసాయి జిల్లా గోరంట్ల నుంచి శివ అనే డ్రైవర్ కారులో వచ్చి లేపాక్షి ఆలయం వద్ద కార్ పార్కింగ్ చేశాడు. కాంట్రాక్టర్ వచ్చి 80 రూపాయలు అడగగా రాష్ట్రంలో ఎక్కడ పార్కింగ్ ఫీజు 80 రూపాయలు లేదు నీవు మాత్రం 80 రూపాయలు వసూలు చేస్తున్నావని గొడవకు దిగడం కొసమెరుపు. మేము ఎన్నో చోట్లకి పోతుంటాము ఎక్కడ కూడా 50 రూపాయలు పైన వసూలు చేయడం లేదు నీవు మాత్రమే 80 రూపాయలు వసూలు చేయడం ఇది అన్యాయం అంటూ గొడవ కు దిగాడు.గతం లో పంచాయతీ అధికారులు వేలంపాట






నిర్వహించినప్పుడు పార్కింగ్ ఫీజు 50 రూపాయలు వసూలు చేయాలని కాంట్రాక్టర్ కు పంచాయతీ అధికారులు చెప్పినప్పటికీ కాంట్రాక్టర్ 80 రూపాయలు వసూలు చేస్తూ యాత్రికుల నడ్డి విరుస్తున్నాడు, ఈ తంతు మండల అధికారులకు పంచాయతీ అధికారులకు, సంబంధిత శాఖల అధికారులకు తెలిసినప్పటికీ, ఏనాడు ప్రశ్నించిన పాపను పోలేదు, అధికారులు ప్రశ్నించినప్పటికీ, కాంట్రాక్టర్ మాత్రం 80 రూపాయల వసూలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడు. కాంట్రాక్టర్ అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అధిక పార్కింగ్ వసూలు చేస్తూ కాలం వెళ్ల తీస్తున్నాడు. గతంలో కలెక్టర్ ఆదేశించిన కిందిస్థాయి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం కోసమెరుపు, ఇప్పటికైనా కాంట్రాక్టర్ పై సంబంధిత ఉన్నత అధికారులుకాని, స్థానిక శాసనసభ్యుడు కానీ, స్థానిక అధికారులు కానీ చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపలేకపోవడం

# బాధాకరం... డి సి సి అధ్యక్షులు

**హిందూపురం డిసెంబర్ 28సూర్య న్యూస్** భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇక లేరు అన్న విషయం తెలుపడానికి చింతిస్తూ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ



దినోత్సవం వేడుకలు జరుపలేక పోవడం బాధాకరమని డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయ తుల్లా, అసెంబ్లీ కో ఆర్డినేటర్ %వీజు% కిఫాయతుల్లా శని వారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా డి సి సి ప్రెసిడెంట్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ నాయకత్వంలోనే భారత దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చాయని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీకు ఆయన చివరి గడియ వరకు సేవలందించారని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రపంచ దేశాలతో అవినాభావ సంబంధాలు ఏర్పరచుకొని భారతదేశాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం కూడా మన్మోహన్ సింగ్ మృతికి చిహ్నంగా సంతాప దినాలు ప్రకటించడంతో సభలు సమావేశాలు తదితర కార్యక్రమాలు జరుపకూడదనే సందేశంతో డిసెంబర్ 28 వ తేదీన జరగవలసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరపలేక పోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెలుపడానికి బాధాకరంగా వుందని అన్నారు. మరోసారి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపుతూ ఆయన కుటుంబానికీ ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని పేర్కొన్నారు.

### అనేక సిదిలాస్టులో దేవాలయాలకు ప్రభుత్వమే

# సహకారం అందించాలి

**దేవరపల్లి డిసెంబర్28 సూర్య న్యూస్** మండల పరిధిలో ని లక్ష్మీపురం గ్రామంలో శివాలయం వద్ద విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం బహిరంగ సభ కు





ఆహ్వానించే కార్యక్రమా సమావేశంలో మండల విశ్వహిందూ పరిషత్ కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ పూర్వం మన హిందూ పెద్దలు నిర్మించిన అనేక ఆలయాలు శిధిలా వస్థలో ఉన్నవి మరియు మన ఆలయాలు మనం పరిరక్షించు కొనటానికి మరియు సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి మనం అందరం జనవరి 5 వ తేదీన హైందవ శంఖారావం బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరినారు మరియు పూర్వం భారతదేశంలో హింద దేవాలయాల సంపదను బ్రిటిష్ పాలకులు మరియు సుల్తాన్లు బంగారం, వజ్రాలు మరియు సంపదను దోసుకున్నారు ఇప్పుడు మన పాలకులు హిందూ భక్తుల విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్లు చేస్తున్నారు మరియు గ్రామీణ ప్రాంతాల్లో అనేక దేవాలయాలకు అర్చకులు నిర్వహణకు మరియు ధూప దీప నైవేద్యాలకు ప్రభుత్వం నుండి ఏ విధమైన సాకారం లేక నిర్వహణ చేయుటకు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని తెలియజేసినారు మరియు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కమిటీ సభ్యులు చాటి వెంకటరమణ మాట్లాడుతూ దేవరపల్లి మండలం నుండి భారీగా బహిరంగ సభకు విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరినారు మరియు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కండ వ్యవస్థ ప్రముఖ గోలింగ చారి మరియు మండల సమరసత ఫౌండేషన్ కన్వీనర్ బొల్లిన సత్యవతి, గ్రామ కన్వీనర్ పిన్నమనేని శ్రీనివాస్, బొల్లిన సతీషభజన సమాజం సభ్యులు పాల్గొన్నారు మరియు ఇంటింటా కరపత్రాలు స్టిక్కర్లు అందించి పేర్లు నమోదు చేసుకున్నారు.

### దేశం గర్వించదగ్గ గొప్ప ఆర్థిక వేత్తను దేశం కోల్పోయిందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కన్నీటి పర్యంతమైన కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంగాధర్ అన్నారు



**సోమందేపల్లి డిసెంబర్ 28 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక వేత్త నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన కొద్దీ ఒదిగి ఉన్న గొప్ప నాయకుడు స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని, భారతదేశ ఆర్థిక, మౌలిక సదుపాయాల ప్రకృతి దశ్యాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన రచనలు మన భారతదేశ చరిత్రలో నిలిచిపోతాయని,ఆర్థికవేత్త మాజీ దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ లాంటి మహనీయుడిని భారతదేశం కోల్పోయిందని కన్నీటి పర్యంతమైన సోమందేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గంగాధర్ అన్నారు.

### కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన

# వాలీబాల్ టోర్నమెంట్

**మచిలీపట్నం డిసెంబర్ 28సూర్య న్యూస్ :** మచిలీపట్నం పద్మావతి కళాశాల గ్రౌండ్స్ లో శనివారం కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ, డైరెక్టర్ కొల్లు పునీత్ చంద్ర






ఆధ్వర్యంలో మచిలీపట్నం నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. అనంతరం మీడియాతో డైరెక్టర్ కొల్లు పునీత్ చంద్ర మాట్లాడు తూ, మచిలీపట్నం నియో జకవర్గం స్థాయిలో జరుగుతున్నటువంటి టోర్నమెంట్ కు 18 టీం హాజరయ్యాయని గెలిచిన టీమ్లకు జనవరి మూడు నాలుగు తేదీల్లో జరిగే యువ కెరటాలలో బహుమతి ప్రధానం జరుగుతుందని ఆడటానికి వచ్చిన ప్రతి ఒక్క టీంకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానిస్తాయని యువతీ, యువకులలో నేటి సమాజంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ముఖ్యమైనవి అని అన్నారు. విద్యార్థులు ,యువకులు, మహిళలు క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. చిన్న ,పెద్ద అని తేడా లేకుండా క్రీడల్లో పాల్గొంటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని, శరీరం వివిధ రోగాల బారిన పడకుండా ఉంటుందని అన్నారు. ఈ టోర్నమెంకు కార్పొరేటర్ సమతా కీర్తి, తెలుగు యువత అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు- పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించిన ఈఓ

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 19 నుండి మార్చి వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల నిర్వహణకుగాను వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు శనివారం పలు పార్కింగు ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలను పరిశీలించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. గంగాధర మండపం నుంచి దక్షిణ మరియు ఉత్తరంవైపు గల ప్రధాన రహదారులు, టూరిస్ట్ బస్టాండు, యజ్ఞవాటిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీప ప్రదేశాలు, సాంస్కృతిక కళాప్రదర్శన వేదిక ( యాంఫీ థియేటర్), ఏనుగుల చెరువుకట్ట మొదలైనవాటిని కార్యనిర్వహణా ధికారి వారు పరిశీలించడం జరిగింది .ఈసందర్భంగా కార్యనిర్వహణా ధికారి వారు మాట్లాడుతూ గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా భక్తులు సేద తీరేందుకు తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ షెడ్లలో గ్రీన్ మ్యాట్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా గంగాధర మండపం నుంచి సర్వదర్శనం క్యూలైన్ ప్రారంభమయ్యే ప్రవేశద్వారం వరకు గల ప్రధాన రహదారికి కుడివైపున దర్శనం కోసం భక్తులు వేచివుండేందుకు వీలుగా విశాలమైన షెడ్డును, క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు. వీటికి ఎదురుగా అంటే ప్రధాన రహదారికి ఎడమవైపున సామాన్లు భద్రపరుచుకునే గదిని, పాదరక్షలు భద్రపరుచుకునే గదులను ఏర్పాటు చేయాలన్నారు. వీటిని వీలైనంత విశాలంగా ఏర్పాటు చేయాలన్నారు.క్యూకాంప్లెక్సుకు కుడివైపున (క్యాంటిన్ నెం-1: తొలగించిన ప్రదేశం) శాశ్వత ప్రాతిపదికన షెడ్డును నిర్మించాలన్నారు. ఈ షెడ్డులో శీఘ్ర దర్శనం క్యూలైన్లను ఏర్పాటు చేసే వీలు కలుగుతుందన్నారు.తరువాత పలు పార్కింగు ప్రదేశాలను సందర్శించారు. వివిధ పార్కింగు ప్రదేశాలలో ఇప్పటికే. ప్రారంభించిన జంగిల్ క్లియరెన్సు పనులను/ పిచ్చిమొక్కలను తొలగించే పనులను) త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జంగిల్ క్లియరెన్సు పూర్తయిన వెంటనే గ్రావెల్ వేయించి, ఆయా ప్రదేశాలను చదును చేసే లెవెలింగు పనులను ప్రారంభించాలన్నారు.ముఖ్యంగా పార్కింగు ప్రదేశాలలో అక్కడక్కడా గల బండరాళ్లు మొదలైనవాటిని వెంటనే తొలగించి తగిన విధంగా చదును చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాలు, వాటి పరిసరాలన్నీ కూడా శుభ్రంగా ఉండేందుకుగాను అవసరమైన



అన్ని చర్యలను చేపట్టాలని పారిశుద్ధ్యవిభాగాన్ని ఆదేశించారు. అన్ని ప్రదేశాలలో కూడా ఎక్కువ సంఖ్యలో చెత్తకుండీలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాలలో కూడా మంచినీటి సదుపాయం మరియు తాత్కాలిక విద్యుద్దీకరణ పనులు చేపట్టాలని నీటిసరఫరా మరియు ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు. వీలైనంత మేరకు అన్ని ప్రదేశాలలో కూడా తాత్కాలిక శౌచాలయాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా పార్కింగ్ ప్రదేశాలలో వీలైనచోట్లంతా ప్రథమచికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా సమాచార కేంద్రాలను (%మీుఎ నవశ్రీజూ ాశీబ జవత్‌వతీం%) కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా సమాచార కేంద్రాలలో సమాచార కరపత్రాలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు.ఆయా పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవలసిన దారులు మరియు సార్కింగ్ స్థలాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయాలని శ్రీశైలప్రభ మరియు ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. తరువాత మంచినీటిసరఫరాకు సంబంధించి పాత ఫిల్టరుబెడ్లో సంచార వాటరు ట్యాంకులు నీటిని నింపుకునే కేంద్రాన్ని ( వాటర్ ఫిల్లింగు పాయింట్) పరిశీలించారు. విశాలమైన ఈ ఫిలింగ్ పాయింట్ ప్రాంగణములో జంగిల్ క్లియరెన్సు పనులను వెంటనే చేపట్టాలన్నారు. పాత ఫిల్టరుబెడుకు ప్రస్తుతం ఒకే రహదారి వుందని, దీనివలన వాటరు ట్యాంకుల రాకపోకలకు యిబ్బందిగా ఉంటుందని చెబుతూ అదనంగా ఫిలింగు పాయింట్ వరకు మరో రహదారిని ఏర్పాటు చేయాలన్నారు. వాటర్ ట్యాంకు వాహనాలు ఫిల్లింగ్పాయింట్ వద్దకు వెళ్ళేందుకు ఒక రహదారి, వెలుపలకు వచ్చేందుకు మరో రహదారిని వినియోగించాలన్నారు.పాత ఫిల్టరు బెడ్




ప్రాంగణములో ఉసిరివనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రతిపాదితవనములో ఉసిరిమొక్కలతో పాటు ఇతర దేవతా వృక్షాలను, ఫలవృక్షాలను, పూలమొక్కలను నాటాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. ఈ ప్రాంగణాన్నంతా కార్తిక వనభోజనాలకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. దీని వలన భక్తులు ఆ ప్రదేశంలో కార్తికమాసంలో వనభోజనాలు ఆచరించేందుకు వీలు కలుగుతుందన్నారు.తరువాత మాడవీధిలోని కళాప్రాంగణం వెనుక భాగంలో ( అడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాల ఎడమవైపు ప్రదేశం) కూడా పార్కింగు ప్రదేశంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రదేశంలో ప్రముఖులు మరియు అధికారుల వాహనాలను (వి.ఐ.పి వెహికల్ పార్కింగు) నిలిపే ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఏనుగుల చెరువుకట్టను సుందరీకరించే పనులకు తగు ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈ సుందరీకరణ వలన ఆలయం వెనుక భాగమంతా కూడా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు.ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో హేమారెడ్డి మల్లమ్మ మందిరం సమీపంలోని యాంఫీ థియేటరులో కూడా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.ఎం. మురళీబాలకృష్ణ, ఎం. నరసింహారెడ్డి, పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, సివిల్ మరియు ఎలక్ట్రికల్ విభాగపు ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి. చంద్రశేఖరశాస్త్రి, పి.వి.సుబ్బారెడ్డి, సంబంధిత సహాయ కార్యనిర్వహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రాన్ని

# ఏర్పాటు చేయండి

**హొళగుంద డిసెంబర్ 28 సూర్య న్యూస్:** మండలంలోని హెన్నూరు గ్రామంలో చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ భర్త




జి.నాగిరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కాళింగా గ్రామస్తులు రాము తదితరులు రెవిన్యూ సదస్సుల తహసిల్దారు సతీష్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో సుమారు 200 కుటుంబాలు ఉన్నాయని అయినా వారికి అంగన్వాడి కేంద్రం లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. అయితే హెన్నూరు, హెన్నూరు క్యాంపు, నాగరకన్వి గ్రామాలు కలిసి ఒక పంచాయతీగా ఉందని ఇందులో హెన్నూరు క్యాంపు మరియు నాగరకన్వి గ్రామాలకు విడివిడిగా అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, తమ హెన్నూరు గ్రామానికి మాత్రం హెన్నూరు క్యాంపు గ్రామానికి అనుసంధానం చేస్తూ అంగన్వాడీ కేంద్రాన్ని అక్కడికి మాత్రమే వచ్చారని అక్కడికి వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్ల మేర కాలినడకన అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారిపై నడవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తపరిచారు. కావున తమ గ్రామంలోనే నూతనంగా అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు తహసిల్దారు సతీష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నారాయణ, హనుమంత, రామ, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రంగనాథ స్వామి క్యాలెండర్ల ను ఆవిష్కరించిన

# ఆలయం చైర్మన్ సుధీకర్ రెడ్డి

**పులివెందుల డిసెంబర్ 28 సూర్య న్యూస్:** పురాణ ప్రసిద్ధి చెందిన పులివెందులశ్రీ రంగనాథ స్వామి వారి 2025 నూతన క్యాలెండర్ లను శనివారం స్థానిక శ్రీ రంగనాథ స్వామి



ఆలయంలో ఆలయ చైర్మన్ చింత కుంట సుధీకర్ రెడ్డి లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీ రంగనాథ స్వామి వారి క్యాలెండర్ ను రూపొందించడంలో కృషి చేసిన శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అభినందించారు. క్యాలెండర్ లు ఆలయంలో భక్తులకు అందుబాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు. రాబోయే నూతన సంవత్సరం మరియు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం పలు వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ముక్కోటి ఏకాదశి నాడు స్వామి వారి కళ్యాణం ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కొట్టే వెంకటరమణ, శ్రీ రంగనాథ ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, రాజసింహ శర్మ,శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ప్రతినిధులు కూరగాయల ప్రసాద్, బాబు ,గంటా సుబ్బరాయుడు, ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు, పాల్గొన్నారు.

# ఎంపీడీవో పై దాడిని ఖండిస్తూ నిరసన చేసిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

**గోరంట్ల డిసెంబర్ 28 సూర్య న్యూస్** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ బాబు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ శనివారం గోరంట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఎంపీడీవో పై దాడి అనేది



చాలా హేయమైన చర్య, నిందితులపై వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి బాధితున్ని పరామర్శించి నిందితులపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు మరియు జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### షెడ్యూల్ కులాల లోని ఉప కులాల ప్రజల నుంచి అభ్యంతరాలు, వినతులను స్వీకరించిన

# ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

**మచిలీపట్నం డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ శనివారం కృష్ణా జిల్లాలో పర్యటించింది. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ సమావేశ మందిరంలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై ఆయా కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల నాయకుల నుంచి ఏక సభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా వినతులు, అభిప్రాయాలు, సూచనలను జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, జిల్లా ఎస్పీ, ఆర్. గంగాధర్ రావు, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షాహిద్ బాబు షేక్ ఇతర అధికారులతో కలసి స్వీకరించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో మొత్తం 343 వినతులు, మెమోరాండాలను వివిధ షెడ్యూల్డ్ ఉప కులాల ప్రతినిధులు కమిషన్ కు అందజేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా నలుమూలల నుంచి సుమారు మూడు వేలమందికి పైగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా పలు ఎస్సీ ఉప కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, కులాల పునర్విభజనపై అందిన ఫిర్యాదులు, విజ్ఞప్తులను పూర్తిగా చర్చించి తదుపరి చర్యల నిమిత్తం కమిషన్ ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నందు అభిప్రాయాలు వినతులను సమర్పించేందుకు వచ్చే కుల సంఘాలు, ప్రజలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా నమోదు చేసి టోకెన్ల జారీ చేయటం ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి కే స్వాతి, డి.ఎస్.పి ఎండి. అబ్దుల్ సుభాన్, సహాయ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 29 డిసెంబర్, 2024

## గ్రూపు రాజకీయాలు వద్దు అందరు
# కలిసిమెలిసి పనిచేద్దాం
**:మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్**


**పామిడి డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం కుమారుడు పామిడి మండలం ఇన్చార్జ్ ఈశ్వర్ తెలుగుదేశం పార్టీ



కార్యాలయంలో శనివారం కార్య కర్తలతో సమావేశం నిర్వహిం చారు మండల ఇన్చార్జి ఈశ్వర్ మాట్లాడుతూ సభ్యత్వం నమోదు పోటీ పోటీగా నిర్వహించి అనుకున్న సమయం కంటే కొంతమంది కంప్లీట్ చేశారు మనమందరం వర్గాలు విడిచి గ్రూపు రాజకీయాలు లేకుండా కలిసికట్టుగా పనిచేస్తే రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్తకు మేలు జరుగుతుందన్నారు ఎందుకంటే ఈ మధ్యకాలంలో కొంతమంది గ్రూపు రాజకీయాలు చేసుకొని పార్టీ కోసం కష్టపడిన వారు చాలామంది పార్టీ కార్యక్రమాలకు పాల్గొనకుండా ఉన్నారని కొంతమంది నాయకులు సమాచారం అందించారు ఇప్పటినుండి అలా కాకుండా ప్రతి ఒక్క కార్యకర్త వర్గాలు విడిచిపెట్టి మనమందరం తెలుగుదేశం పార్టీ వర్గమే ఎవరికైనా ఇబ్బందులు ఉంటే ప్రతి ఒక్క ఇంటికి వచ్చి వారి సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించడానికి ఎమ్మెల్యేకు తెలియజేసి పరిష్కరిస్తాంమాపై నమ్మకం ఉంచి అతి తక్కువ సమయంలోనే మా కుటుంబాన్ని ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలకు దక్కుతుంది మా ప్రాణం ఉన్నంతవరకు మీకోసం పనిచేస్తాం ఇప్పటినుండి ఎవరికి ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్, కత్తిరిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ ముసలి రెడ్డి,ధనుంజయ, వెంకటేష్ కరూర్, శివశంకర్,విజయ్ భాస్కర్, రమేష్ నాయక్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం మాయం కేసులో అధికారులు వేగవంతమై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**మచిలీపట్నం డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** వైసీపీ కృష్ణా జిల్లా అధ్యక్షులు పేర్ని నాని సతీమణి పేరుని జయసుధ పేరు పై ఉన్న గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం




అయినట్లు అధికారుల విచారణలో బయటపడటంతో అధికారులు చర్యకు సిద్ధమై కేసు నమోదు చేసిన విషయం అందరికీ తెలిసింది ఒక ప్రక్కన పోలీసులు వివిధ కోణాలలో విచారిం చడంతోపాటు అందుకు బాధ్యులపై చర్య తీసుకోవడంతోపాటు ప్రోత్సహించిన వారిపై కూడా చర్య తీసుకోవడానికి సిద్ధమయ్యారు ఈ నేపథ్యంలో పేర్ని జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ తో కోర్టుని ఆశ్రయించడంతో ఇప్పటికీ మూడు సార్లు వాయిదా పడిన విషయం అందరికీ తెలిసిం దే కానీ ఈ కేసు లో బాధ్యులను అదుపులో తీసుకుంటారా లేక బెయిల్ వస్తుందా అనే ఆలోచన ప్రతి ఒక్కరిని తట్టి లేపుతుంది ఇప్పటికి కోర్టు వాయిదా వేయడం ఈ కేసు జాప్యం జరగడంతో టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కేసు విచారణ వేగవంతం చేయాలని రేషన్ బియ్యం కేసులో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం తాలూకా పోలీస్ స్టేషన్లో టిడిపి నేతలు ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా ఎస్పీ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశారు అధికారులు వెంటనే కేసు కు సంబంధించిన ముద్దాయిలను అరెస్టు చేసి చర్య తీసుకోవాలని పలువురు టిడిపి నేతలు డిమాండ్ చేశారు.

# శివలీల దాతృత్వం మహోన్నతం
**దుప్పట్ల పంపిణీ అభినందనీయం**
**ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్**

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 28 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు కుటుంబాలకు నల్లగొండ జిల్లా కనగల్లు



మండలంలోని కనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ ఆర్ఎంపీ,న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు దుప్పట్లను పంపిణీ చేశారు. శివలీల దాతృత్వంమహోన్నతమైనదని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్,



హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణిం చారు. ఆమె నిర్వ ర్తిస్తున్న అనేక సే వా కార్యక్రమాలు ప్రముఖుల మన్న నలను పొందు తున్నా యని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఎముకలు కొరికే చలికాలంలో పలు కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేసేందుకు ముందుకొచ్చిన దాతలకు ఆయన అభినందనలు తెలిపారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమ నిర్వహణ కోసం ఆర్థిక సహకారం అందజేసిన దాసోజు కృష్ణమా చారి ఆర్ఎంపీ,భిక్షాల మహేష్ ఆర్ఎంపీ, సామాజిక కార్యకర్త సిహెచ్ లక్ష్మీబాయి, బాల మాధవి, నాగమణి అభినందనీయులని, సామాజిక స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యహరిస్తున్న కంబాల శివలీల. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను అబ్దుల్ కలాం,సర్ధార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న,మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయుడు, సావిత్రి బాయ్ పూలే వంటి పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాని, రాజేందర్, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
**నేడు బనగానపల్లెలో ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా మెగా రాలి**
**మెగా ర్యాలీలో లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్సీ అదిరాజ్ సింగ్ రాణా, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు**

**నంద్యాల/బనగానపల్లె డిసెంబర్ 28 సూర్య న్యూస్** ప్రజల సహకారం లేనిదే ఏ కార్యక్రమాన్ని విజయవంతం



చేయలేమని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీసుకురావాలంటే, వారి సహకారం అవసరమని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి – ఇందిరమ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా మెగా ర్యాలీని నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత బనగానపల్లె లక్ష్యంగా..నా బనగానపల్లె – నా ఆరోగ్యం' పేరుతో నిర్వహించిన మెగా ర్యాలీలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తదితరులు పాల్గొన్నారు. ఈ మెగా ర్యాలీకి వేలాదిగా తరలి వచ్చిన ప్రజలు, విద్యార్థులు, యువకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు ప్లాస్టిక్ వ్యతిరేకంగా నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యతిరేకంగా ఏ కే అనిల్ టీమ్ వాళ్లు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు చేసిన నృత్యం అందరినీ అలరించింది.. వారిని ప్రోత్సహిస్తూ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి రూ. 10 వేలు వారికి బహుమతిగా అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ నా సతీమణి ఇందిరమ్మ ప్లాస్టిక్ రహిత కార్యక్రమం ప్రారంభించిన తొలినాళ్లలో ఎంత వరకు దీన్ని తీసుకెళ్లగమనే ఆలోచనలు ఉన్నప్పటికీ, ఆమె ఎంతో పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో అవగాహన తీసుకురావడం ప్రతి మహిళకు ఇది ఎంతో స్పూర్తి ప్రదాయకమన్నారు. ఏదైనా కార్యక్రమం ప్రారంభించడం విజయవంతం చేయడం అంతా సులభం కాదని... మనకు ఎన్నైనా కోరికలు ఉండొచ్చు, కానీ ప్రజల సహకారం లేనిదే ఏ కార్యక్రమాన్ని కూడా ఏ ఒక్కరు, లేదంటే ఏ ప్రభుత్వం విజయవంతం చేయలేదన్నారు. ప్రజల సహకారం ఉన్నప్పుడే నా బనగానపల్లె – నా ఆరోగ్యం విజయవంతంమవ ుతోందన్నారు.. నేడు బనగానపల్లె ప్రజల్లో వచ్చిన మార్పు నాకు ప్రత్యక్షంగా కనిపిస్తోందన్నారు. గతంలో మండీ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం పెట్టినప్పుడు వాళ్లు ఎంతో గొప్పగా సహకరిస్తామని మాట ఇవ్వడంతో దీనికి తొలి అడుగు పడిందన్నారు.. గత రెండున్నర నెలలుగా బీసీ ఇందిరమ్మ, శ్రీనయ్య అందరూ కలిసి ఈ ఉద్యమాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లారని మంత్రి తెలిపారు. అలాగే స్కూళ్లు, కాలేజీలకు వెళ్లి సహకరించమని కోరినప్పుడు, వారంతా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు, వారి తల్లిదండ్రుల్లో కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏ కార్యక్రమైన విజయం సాధించాలంటే, మహిళల సహకారం అవసరమని మంత్రి అన్నారు. నేడు మహిళలంతా కలిసికట్టుగా ఈ ఉద్యమాన్ని మీ ఇంటి నుంచే మొదలు పెట్టాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బనగానపల్లెలో పర్యటించినప్పుడు, ఎక్కడికెళ్లినా, మురికికాల్వలు ప్లాస్టిక్ తో నిండిపోయి, రోడ్లపైకి చెత్త వచ్చే పరిస్థితి ఉందన్నారు.. ఇది ఎన్నిసార్లు తొలగించినా మళ్లీ, మళ్లీ వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. నేడు మన ఇంటిని మాదిరిగా, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలనే తపనతో పాటు మనకు సామాజిక బాధ్యత ఉండాలన్నారు. నేడు స్వచ్ఛ భారత్ పేరుతో ప్రధాని నరేంద్రమోదీ, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పర్యావరణం కాపాడుకోవడం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్లాస్టిక్ క్యాన్సర్ కారణభూతంగా మారిందని, గతంలో మనం ఎక్కడో ఒక చోట క్యాన్సర్ అనే మాట వినేవాళ్లం.... కానీ నేడు చాలా మంది మనకు తెలిసిన వాళ్లే క్యాన్సర్ బారిన పడిన సందర్భాలు అనేకం చూస్తున్నామన్నారు. క్యాన్సర్ కు మూలమైన వ్రేళ్లు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ద్వారా మన ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు, ఆస్పత్రులు, కాల్వలు, అపరిశుభ్రంగా ఉంటే ప్రజలు ప్రభుత్వాలు, నాయకులు, అధికారుల వద్దకు వెళతారన్నారు. కానీ ఈ సమాజం మనది... మనమే ఎందుకు మన పరిసరాలను శుభ్రం చేసుకోకూడదనే ఆలోచన రావడం లేదు.. ఇది నా గ్రామం, నాది అనే మన ఆలోచనలో మార్పు రావడం ద్వారానే ప్లాస్టిక్ వంటి వాటిని ఈ సమాజం నుంచి తరిమిగొట్టగలమన్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బీసీ ఇందిరమ్మ చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం చాలా సంతోషకరం.. ప్లాస్టిక్ నివారణ, పారిశుధ్య నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టడం చెప్పినంతా సులువు ఎంతమాత్రం కాదన్నారు. ఇది ప్రాక్టీకల్ గా చాలా కష్టంతో కూడుకున్నది.. సమాజంలో అందరినీ కలుపుకుని పోవాలి, అదే సమయంలో దీన్ని నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. అయితే ప్రతి ఒక్కరినీ ప్రేరేపించి, వారిలో ప్లాస్టిక్ పై అవగాహన కల్పించి వారిని చైతన్యపరచాలన్నా ఇందిరమ్మ గారి ఆలోచన చాలా గొప్పదన్నారు. ప్లాస్టిక్ వంటి వస్తువులను వాడి పారేసిన తర్వాత, వాటిని కాలిస్తే, ఆ పొగను పీల్చడం ద్వారా లంగ్ క్యాన్సర్ వంటివి వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే నాశనం చేసుకుంటున్నామని చిన్నారులు ప్రదర్శించిన స్కిట్ లు ఎంతో సందేశాన్ని ఇస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ ను నివారించడంతో పాటు, పచ్చదనం పెంచాలన్న గొప్ప మెసేజ్ ఇవ్వడం గొప్ప నిర్ణయం అన్నారు. బీసీ ఇందిరమ్మగారు ఒక్కరిగా ప్రారంభించిన ఉద్యమం నేడు ఇంతమందిని ప్రేరేపించింది.. మనం ఈరోజు చేస్తున్న ఈ కార్యక్రమం మన మంచి భవిష్యత్తుకు పునాది అన్నారు. మనం అంతా కలిసి పనిచేస్తే, ఈ ప్లాస్టిక్ ను తరిమివేయడం ఏమాంత పెద్ద విషయం కాదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం కోసం మంచి సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన వెనక్కి తిరిగి చూడకుండా ముందుకు సాగాలన్నారు. మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలి, మన పట్టణాన్ని మనమే పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని చూస్తూ కూర్చోకుండా నేడు బీసీ ఇందిరమ్మగారు వేసి ఒక అడుగు ముందుకు వేయడం ద్వారా నేడు బనగానపల్లెలో ఈ మార్పు కనిపిస్తోందన్నారు. భవిష్యత్తులో వేరే ప్రాంతం నుంచి వచ్చిన వాళ్లు ప్లాస్టిక్ ను తీసుకొస్తే మేము తీసుకోమంటూ




ఖచ్చితంగా చెప్పే విధంగా మనలో మార్పు రావాలన్నారు. మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి %-% ఇందిరమ్మలు దంపతులు ఈ నిర్ణయం తీసుకోవడం చాలా అభినందనీయమన్నారు.. ఇది నిర్ణయం తీసుకున్నంత ఈజీగా మాత్రం కాదు, అమలు చేయడంలో అనేక సమస్యలుంటాయన్నారు. ఇంతటి గొప్ప నిర్ణయం తీసుకున్న మంత్రిగారికి ప్రజలంతా సహకరించాలన్నారు. ఇది మన భవిష్యత్తు కోసం.. మనం తీసుకున్న నిర్ణయమన్నారు. మన బనగానపల్లె స్పూర్తిగా ప్రారంభమైన ఈ ఉద్యమం భవిష్యత్తులో నంద్యాల జిల్లా... ఆంధ్రప్రదేశ్ మొత్తంగా ఆదర్శంగా తీసుకునే వరకు దీనిని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారుఈ సందర్భంగా బీ సీ ఇందిరమ్మ మాట్లాడుతూ... నా బనగానపల్లె నా ఆరోగ్యమే లక్ష్యంగా ప్లాస్టిక్ పై అవగాహన కోసం నిర్వహించిన కార్యక్రమాల ద్వారా నేడు చాలా మంది విద్యార్థుల్లో సైతం మార్పు కనిపిస్తోందన్నారు. నేడు ఏ స్కూల్ కు వెళ్లినా విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. విద్యార్థులు.. తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వినియోగించడం వల్ల వచ్చే నష్టాల గురించి అవగాహన కల్పిస్తున్న విషయాలు విన్నప్పుడు నిజంగా ఈ కార్యక్రమం విజయవంతంమైందని భావించానన్నారు. నేడు ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను తిని, ఆవులు, గెదేలు వంటి జంతువులు సైతం చనిపోయే పరిస్థితి నెలకొందన్నారు. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడే ప్రమాదం కూడా లేకపోలేదున్నారు... గతంలో అతి స్వల్పంగా ఉన్న క్యాన్సర్ ఆస్పత్రులు, నేడు ఇంత పెద్ద ఎత్తున పెరుగుతున్నాయంటే, క్యాన్సర్ బాధితుల సంఖ్య క్రమేపీ భారీగా పెరుగుతుందని అర్థం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి, క్లాత్ కవర్లు, బ్యాగులు వంటివి వినియోగించాలని ఆమె సూచించారు. ప్రతి నెలా ఒక్కో ఇంట్లో 1 కేజీ ప్లాస్టిక్ వస్తుందని, ఒక్క మన బనగానపల్లెలోనే 12 వేల నుంచి 17 వేల ఇళ్లులు ఉన్నాయని.. అంటే ప్రతి నెల 5 టన్నుల ప్లాస్టిక్ మన బనగానపల్లెలో వస్తోందన్నారు.. వ్యాపారస్తులు కూడా సాధ్యమైనంత మేర ప్లాస్టిక్ ను వాడకుండా ఉండాలన్నారు.. సంక్రాంతి నుంచి బనగానపల్లెలో ప్లాస్టిక్ కనిపించకూడదనే నియమంతో మనమంతా కలిసికట్టుగా పనిచేయలన్నారు.. నేడు వ్యాపారస్తులు, షాపులు యాజమాన్యాలు సహకరిస్తున్నార న్నారు. తాజాగా బనగానపల్లెలో సహజసిద్ధంగా మొక్కజొన్న పిప్పితో తయారు చేసిన కవర్లు కూడా అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి సహకరించాలన్నారు.. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, కాల్వలు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు ... బనగానపల్లె పట్టణాన్ని క్లీన్ చేయడానికి చుట్టు ప్రక్కల నుంచి సిబ్బందిని తీసుకువచ్చి పారిశుధ్యంగా మార్చడానికి 2 %-% 3 నెలల సమయం పట్టిందని ఆమె తెలిపారు. అయినప్పటికీ తిరిగి మళ్లీ అదే విధంగా తీసుకొచ్చి కాల్వల్లో చెత్తను వేస్తే, అవి పేరుకుపోయే పరిస్థితి వస్తోందన్నారు.. కాబట్టి మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటేనే, బనగానపల్లె పరిశుభ్రంగా మారుతుందన్నారు.

## ఉద్యోగులను వేధిస్తున్న ఏవో ను
# సస్పెండ్ చేయాలి
**ఎంక్వైరీ అధికారికి వినతి పత్రం**
**కేఎల్ స్వామిదాస్ మాదిగ డిమాండ్**

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్ 28 సూర్య న్యూస్** అనంతపురం జిల్లా,గుంతకల్ ఏరియా హాస్పిటల్ నందు ఏవోగా విధులు నిర్వర్తిస్తున్న రాంప్రసాద్ రావు క్రింది





ఉద్యోగులను వేధిస్తూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా డని ఆయనను వెంటనే వి ధుల నుండి తొలగించి సస్పెం డ్ చేయాలని, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ డిమాండ్ చేస్తూ, శనివారం విచారణకు వచ్చిన ఉన్నతాధికారికి ప్రజా సంఘా ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాట్లాడుతూ, ఆస్పత్రి ఏవో పైన అవినీతి అవకతవకల పైన, క్రింది స్థాయి సిబ్బంది వేధింపుల పైన ,కుల వివక్షతతో వ్యవహరిస్తున్న తీరుపై అనంతపురం నుంచి వచ్చిన ఎంక్వయిరీ ఆఫీసరుకు ఎమ్మార్పీఎస్ దండోరా ఆధ్వర్యంలో ఏవో రాంప్రసాద్ రావు పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని క్రింది స్థాయి ఉద్యోగులను బెదిరిస్తూ వేధింపులకు గురిచేసిన, ఏఓపై శాఖపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు దళిత సంఘాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 28సూర్య న్యూస్ :** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ ప్రకాష్ నగర్ ఎనిమిదో వార్డుకు చెందిన రమావత్ లక్ష్మి భర్త శ్రీను,17,500 చెక్కు షేక్ మొహమ్మద్ %ం/శీ% హుస్సేన్ 60000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో





మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,కౌన్సిలర్ దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ చైర్మన్ సాయి ప్రసన్నకుమార్,ప్రకాష్ నగర్ ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్,కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి..!

**జమ్మలమడుగు డిసెంబర్ 28 సూర్య న్యూస్:** నియోజక వర్గంలోని, ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం దారుణ ఘటన చోటుచేసుకుంది, వైద్యం వికటించి బాలింత సుమతి 25స0"వయసు గల మృతి చెందింది, వివరాల్లోకి పోతే నంద్యాల జిల్లా కొలిమిగుళ్ల మండలం మిర్జాపురం నుంచి శుక్రవారం రెండో కానుపు కోసం కుటుంబ సభ్యులతో కలిసి జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే సుమతి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు.






## కుల గణన సర్వేలో తప్పుల కుల నమోదు చేసిన
# వారిని శిక్షించాలి

**- దళిత సంఘాల నాయకుల డిమాండ్**

**హొళగుంద డిసెంబర్ 28సూర్య న్యూస్:** మండలంలోని హెబ్బటం, మార్లమడికి,నెరణికి , చిన్నహ్యాట తదితర గ్రామాలలో గత ప్రభుత్వంలో చేసిన కుల గల సర్వే నందు మాదాసి




మా దారి కురువలు తమ కులాన్ని మరచి ఎస్సీలుగా నమోదు చేసుకోవడం పట్ల దళిత సంఘాలు ఎమ్మార్పీఎస్ మాల మహానాడు నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోకిల తోట వీరేష్ కోఆర్డినేటర్ గోవర్ధన్ తదితరులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై బాల నరసింహులు కలిసి కులగణనలో తప్పుల తడకగా చేసి తమ కులాన్ని తప్పుడుగా నమోదు చేసిన చేయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని వారు ఫిర్యాదు చేశారు. అలాగే గ్రామ వార్డు సచివాలయ సూచిక పట్టీలలో ప్రదర్శించబడిన జాబితా నుండి గురువులను ఎస్సీలుగా నమోదైన పేర్లను జాబితా నుండి తొలగించి ఎస్సీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ నాయకులు సాయిరాం హెబ్బటం వన్నూరప్ప, పెద్దగోనెహాళ్ వెంకటరాముడు, వీరభద్ర ,మరియు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణను ఆకస్మికంగా...
# తనిఖీ చేసిన ఈఓ

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 28 సూర్య న్యూస్** పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు శనివారం మధ్యాహ్నం అన్నప్రసాద



వితరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి. అన్నప్రసాద వితరణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తులందరు కూడా అన్నప్రసాదవితరణపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత కార్యనిర్వహణాధికారివారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాద వితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా తగు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయా వంటకాలలో కూరగాయలను విరివిగా వాడాలని సూచించారు. ముఖ్యంగా అన్నప్రసాదవితరణలో వండిన ప్రతీవంటకం కూడా ప్రతీ భక్తుడికి అందేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. అన్నప్రసాదవితరణ సమయములో ప్రతీ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతీ హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు అదేవిధంగా అన్నప్రసాద వితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలాతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు. అన్నప్రసాదాలను స్వీకరించే భక్తులు అధికసమయం వేచివుండకుండా ఎప్పటికప్పుడు తగు ఏర్పాట్లు చేస్తుండాలని అధికారులకుసూచించారు.

## కురుకురు లో గ్రామ రెవెన్యూ సదస్సులు



**దేవరపల్లి డిసెంబర్28 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కురుకూరు గ్రామంలో తాసిల్దార్ జ రాజ్యలక్ష్మి అధ్యక్షుతన గ్రామ సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ జె రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ సదస్సు లు వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించా హరిజనా వాడలో తిరుగుతూహరిజనులయొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో 143 దరఖాస్తులు వచ్చిన వాటిలో ఈ సర్వే పై 131 ఆర్ఓఆర్8 సబ్ డివిజన్2 ల్యాండ్ గ్రాబింగ్ 2వచ్చినవని తెలిపారు.

## సామాన్యురాలి ఫోన్‌కు...
# స్పందించిన ఎమ్మెల్యే

**ఉదయగిరి డిసెంబర్ 28 సూర్య న్యూస్** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఒక సామాన్యురాలు ఫోన్ కు తక్షణమే స్పందించారు. వెను వెంటనే అధికారులను పరుగు




పెట్టించారు. పేదల శాసనసభ్యులు అని మరోసారి నిరూపించారు. వివరాల మేరకు వరికుంటపాడు మండలం భోగ్యం వారి పల్లి గ్రామానికి చెందిన సాకే మౌనిక సొంత గృహం నిర్మించుకుంది. విద్యుత్ మీటర్ కోసం ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అయితే బాధితురాలి కుటుంబంలో అందరూ మహిళలే, కుటుంబ పెద్ద లేకపోవటంతో అన్నిటికీ ఆడవాళ్లే తిరగటం తప్పనిసరి అయింది. ఈరోజు రేపు అంటూ ఉదయగిరి విద్యుత్ అధికారులు ఆరు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ ఉన్నారు. విసుగు చెందిన ఆమె శనివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు ఫోను చేసి తన గోడు వెళ్ళబోసుకుంది. ఉదయగిరి విద్యుత్ కార్యాలయం దగ్గర నుంచే ఫోన్ చేసి చెప్పటం తో ఆయన వెంటనే స్పందించారు. విద్యుత్ ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. అధికారులు బాధితురాలు మౌనిక కు ఫోన్ చేసి సోమవారం మీ ఇంటి దగ్గరకు వస్తున్నాం, మీ సమస్య పరిస్కారం చేస్తాం అని చెప్పటం తో, బాధితురాలు ఎంతో సంతోషంగా వెనుదిరిగింది. శాసనసభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. సామాన్యురాలి ఫోన్ తో స్పందించిన ఎమ్మెల్యే తీరుకు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# జగన్ హయాంలోనే విద్యుత్ రంగం సర్వనాశనం

### ఐదు ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం

### పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం...ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 28సూర్య న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే రంగం సంక్షోభంలో కూరుకుపోయి సర్వనాశనం అయ్యిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మిగులు విద్యుత్ పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలేనని ఆరోపించారు. 5 ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారని మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారన్నారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కొల్పోవడం జరిగిందన్నారు. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మెగా వాట్ల ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి



తెచ్చి ఉండేవారన్నారు. దీని వల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో నేడు ఉండేదన్నారు. ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని లాభపడి ఉండేదన్నారు. పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. జెన్ కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణం ఉందన్నారు. నాణ్యమైన బొగ్గు తగినంత నిల్వ పెట్టుకోనందుకు విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక కొత్త విద్యుత్ ప్లాంటును నిర్మించలేదని మండిపడ్డారు. నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్ లను సకాలంలో ప్రారంభించలేదని, దీన్ని కారణంగా చూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుతున్న కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. కూకట్ పల్లిలో హిందూజాలకు చెందిన 10 ఎకరాలు జగన్ బినామీలు కొట్టేసి అందుకు బదులుగా విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా, ఈఆర్సీ వద్దన్నా.. రూ. 1400 కోట్లు హిందుజలకు ధారాదత్తం చేశారని ఆరోపించారు. అధిక వడ్డీ రేట్ల వల్ల రూ.10,892 కోట్లు నష్టం వచ్చిందని, సెకి ఒప్పందంలో జగన్ రూ. 1750 కోట్లు లంచాలు పుచ్చుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదు అయ్యిందని, ఈ సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి రూ. 3850 కోట్లు మొత్తం 30 ఏళ్లకు లక్ష కోట్లు వినియోగదారులపై భారాలు మోపారని పేర్కొన్నారు. ఇలా జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమేనని తెలిపారు. నేడు రాష్ట్రంలో 20 వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవేనని, ఇందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, కొన్ని బీసీ కులవృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నారు. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## విజ్ఞాన్ విద్యాసంస్థల్లో స్పోర్ట్స్ మీట్

**జగ్గయ్యపేట డిసెంబర్28 సూర్యన్యూస్** స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థలలో స్పోర్ట్స్ మీట్ ను శనివారం అట్టహాసంగా ప్రారంభించారు.స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి ఈ పోటీల





లోగో ఆవిష్కరించి క్రీడా జ్యోతి వెలిగించి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడా జ్యోతిని పట్టణ ప్రధాన వీధుల గుండా త్రిప్పి క్రీడా ప్రాంగణానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఎన్సీసీ మరియు క్రీడలు వంటి రంగాలను చదువుతో పాటూ అదనపు అర్హతలుగాఉంచుకోవాలని,విద్యార్థులకు ఈ అవకాశాలను కల్పించటంలో మన విజ్ఞాన్ విద్యా సంస్థ ఎపుడూ ముందు ఉంటుందని, గెలిచిన వారు గర్వించకుండా, ఓడినవారు కృంగిపోకుండా అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఆటలలో కబడ్డీ , ఖో ఖో , వాలీ బాల్, క్రికెట్, టెన్నికాయిట్ , రన్నింగ్ , షాట్ పుట్ , లాంగ్ జంప్ , స్కిప్పింగ్ , మొదలగు సుమారు 10 రకాల ఆటలను బాలబాలికలకు విడి విడిగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమూద్ బాష,ఎన్సీసి ఆఫీసర్ పి శ్రీనివాస రెడ్డి,పీఈటి ప్రశాంత్,ఉపాద్యాయులు పద్మజన్, నజీర్ , సీతారామయ్య , రాము, దాసు, విజయ్, రమేష్, లాలి, శివకన్య, కృష్ణవేణి , భవాని , వినయవాణి,నాగమణి, ఖాదర్ ,గీత,సుమలత తదితరులు పాల్గొన్నారు.

## విధులకు రాకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఎంపియుపి
# పాఠశాల హెచ్ఎం పై చర్యలు తీసుకోవాలి

**ఆర్ పి ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్ డిమాండ్**

**పెద్దకడుబూర్ డిసెంబర్ 28 సూర్య న్యూస్** మండల పరిధిలో ని మురవాణి గ్రామం ఎంపియుపి ఆదర్శ పాఠశాలలో విధులను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెచ్ఎం పై చర్యలు



తీసుకోవాలని డిప్యూటీ డి ఈ ఓ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది మాట్లాడుతూ ఎచ్. మురవాణి గ్రామంలో ఎంపీయూపీ ఆదర్శ పాఠశాలలో హెచ్ఎమ్ గా విధులు నిర్వహిస్తున్నరు,ఎమ్ ఆర్ సి కార్యాలయనికి వెళ్తునట్టు చెప్పి తన వ్యక్తిగత పనులు పై తిరుగుతున్నారు అని గ్రామస్తులు తెలపగా దీని పై మేము పాఠశాలని సందర్శించిగా అప్పుడు హెచ్ ఎమ్ గారు లేకపోవడం, అక్కడ మిగతా టీచర్స్ ని అడగగా ఉదయం పదకొండు గంటలకు ఎమ్ ఆర్ సి కీ వెళ్లారు అని చెప్పారు మేము వెళ్ళినప్పుడు సమయం సుమారు రెండు గంటలకు పైగా అయినా కూడా అయినా ఇంతవరకు రాలేదు అని హెచ్ ఎమ్ కి ఫోన్లో సంప్రదించగా వారు స్పందించ లేదు అని కొద్దిసేపు తరువాత పాఠశాలకీ హెచ్ ఎమ్ రాగా విద్యార్థి సంఘాల గా మేము ప్రశ్నించగా గేట్ దెగ్గర నే మా పై దుర్భాషలాడుతూ మీరు విద్యార్థి సంఘాల అయితే నాకు ఏంటి నాకు అధికారులు, నాయకులు మద్దతు ఉంది మాపై అగ్రహం వ్యక్తం చేశారు . అక్కడ గ్రామస్తులు కూడా హెచ్ ఎమ్ తీరుని చూసి ఆశ్చర్యపోయారు. అలాగే ఆ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం కూడా సరిగా లేదని గ్రామస్తులు తెలపారు. ఇప్పటికి అయినా హెచ్ ఎమ్ గారి పై చర్యలు తీసుకోవాలి ని డిమాండ్ చేశారు. ఈ విషయం పై డిప్యూటీ డి ఈ ఓ స్పందించి విచారణ జరిపిస్తాం అని హామీ ఇచ్చారు.


# నువ్వు పెంచిన విద్యుత్ ఛార్జీలపై నువ్వే ధర్నాలకు పిలుపివ్వడమేంటి జగన్

### వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనే కాదు...సొంత పార్టీలోనూ స్పందన లేదు...ఉనికి కోసమే ఆందోళన పేరుతో వైసీపీ డ్రామాలాడుతోంది

### మా ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదు...ఈ మాటకు కట్టుబడి ఉన్నాం...ఛార్జీల పెంపు పాపం జగన్‌దే...ఈ విషయం చిన్నపిల్లాన్ని అడిగినా చెప్తారు

### జగన్ విధ్వంసం చేసిన విద్యుత్ శాఖను సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల టౌన్ డిసెంబర్ 28 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచనేలేదని, జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది .. వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. 2014 నుంచి 2019 వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంట్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కానీ 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చిపెట్టారన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయండని ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపారన్నారు. సాధారణంగా ఈఆర్సీకి పంపిన 90 రోజుల్లోపు ట్రూప్ అప్ చార్జీలు ఆమోదం పొందాలని... కానీ 2024 మే వరకు కూడా ట్రూప్ అప్ చార్జీలను వాయిదా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూప్ అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని వివరించారు. ప్రతీ ఏటా విద్యుత్ వినియోగం సగటున 6 శాతం పెరుగుతుందని, పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్లు ఉత్పత్తిని కూడా పెంచాల్సి ఉంటుందని వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వీటీపీఎస్, కృష్ణపట్నం జెన్కో ప్లాంట్ల సామర్థ్యాన్ని విస్తరించామన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వాటిని పూర్తి



చేయలేకపోయారన్నారు. అంతేకాకుండా జగన్ రెడ్డి చేసిన పెద్ద పొరపాటు పీపీఏలను రద్దు చేయడమని, పీపీఏల రద్దు కారణంగా 8 వేల మెగావాట్ల వరకు విద్యుత్‌ను ఏపీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఆ 8 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను సీఎం చంద్రబాబు తిరిగి అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. కేవలం సీఎం చంద్రబాబుకు పేరు వస్తుందన్న అక్కసుతోనే జగన్ రెడ్డి నాడు పీపీఏలను రద్దు చేశారన్నారు. పీపీఏలను రద్దు చేయడం కారణంగా విదేశీ బ్యాంకర్లు, పెట్టుబడిదారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారని, ఈ కారణంగా విద్యుత్ వినియోగించుకోకపోయినా డబ్బు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మరోవైపు జగన్ తన కమీషన్ల కక్కుర్తి కోసం ఎక్కువ రేటు కు విద్యుత్ కొనుగోలు చేశారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కనీసం ఒక్క మెగావాట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేదన్నారు. రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని దుమ్మెత్తి పోశారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్ చార్జీలపై జగన్ మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాలకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. నాసిరకం విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని . విద్యుత్ శాఖకు అందించిన సేవలకు సన్మానం చేయాలని జగన్ అంటున్నారని, ప్రజలు ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి జగన్‌ను ఘనంగా సన్మానించారన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై కార్యకర్తలే తిరగబడే పరిస్థితిని తెచ్చుకున్నారన్నారు. కాంట్రాక్టు పనులు చేయించి బిల్లులు ఎగ్గొట్టారన్నారు. వైసీపీ కార్యకర్తలే జగన్ రెడ్డిపై తిరగబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తన ఐదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్ చార్జీలను జగన్ పెంచారని గుర్తు చేశారు. నాడు జగన్ తెచ్చిన పాలసీలను చూసి ఒక్కరూ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదని, విద్యుత్ వ్యవస్థకు రూ.1.29 లక్షల కోట్లు మేర అప్పులు చేశారని విమర్శించారు. ప్రజలపై కరెంటు బిల్లు రూపంలో ఒక్క రూపాయి కూడా భారం వేయబోమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. జగన్ తప్పులతో నాశనమైన విద్యుత్ వ్యవస్థను చంద్రబాబు సరిదిద్దుతున్నారన్నారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపునకు ప్రజల్లోనే కాకుండా, సొంత పార్టీలో కూడా స్పందన లేదన్నారు.

సూర్య

ఆదివారం 29 డిసెంబర్, 2024


# గొడ్డలితో తండ్రిని చంపిన కొడుకు





**కొడవలూరు డిసెంబర్ 28 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం యల్లాయపాలెం తెల్లమిట్ట గిరిజన కాలనిలో దారుణం మద్యం మత్తులో తండ్రి పొట్లూరు పొలయ్య 70 సం , లను ,గొడ్డలితో నరికి చంపి పారిపోయిన కొడుకు.పొట్లూరు సుబ్రమణ్యం. కేకలు విని చుట్టు పక్కల వారు వెళ్లేసరికి రక్తం మడుగులో పొట్లూరు పొలయ్య. ఘటనాస్థలానికి ఎస్సై.కోటిరెడ్డి చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**యాడికి డిసెంబర్ 28 సూర్య న్యూస్** మండలం లోని కమలపాడు రోడ్డు లొ ఉన్న వెంగమా నాయుడు కాలనీలో వెలిసినటువంటి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కి మండల పూజలొ భాగంగా శనివారం స్వామివారికి అభిషేకం చేసి వివిధ పూలమాలలతో అలంకరించారు అర్చన చేసి హారతిని సమర్పించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకొని టెంకాయలు సమర్పించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. మండల పూజ లో భాగంగా ప్రతి రోజు అభిషేక కార్యక్రమం జరుగును సాయంత్రం భజన కార్యక్రమం జరుగును.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

### 10వ తరగతి మెటీరియల్ అందించిన

# జోడాల దంపతులు

**తాళ్ళపూడి డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పెద్దెవంగ్రామం లోని జి.యస్.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జోడాల దంపతులు 10 వ తరగతి మోడల్ పేపర్స్ మెటీరియల్ అందించారు. జోడాల దంపతులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మెటీరియల్ అందిస్తున్నాం అని ఇదే కాకుండా అన్ని పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ అందిస్తున్నాం అని రానున్న కాలం లో నవోదయ, మెరిట్ స్కాలర్ షిప్ మరియు పోటీ పరీక్షల పుస్తకాలు అందిస్తాం అని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం , 10 వ తరగతి లో అత్యున్నత మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహిక బహుమతులు, అమౌంట్ ఇవ్వడం చేస్తున్నము అని అన్నారుహెడ్ మాస్టర్ నాగేంద్ర మాట్లాడుతూ మీ సాయానికి ప్రోత్సాహానికి విలువ కట్టలెం అని మిమ్ములను అభినందిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేయాలి అని కోరారు ఈ కార్యక్రమం లో జోడాల రమాదేవి, శాంతి కుమారి, జామి సత్య నారాయణ,మధు కుమార్,రాజేష్,శ్రీనివాస్,మధు లత పాల్గొని పిల్లలను ఉత్సాహ పరిచారు .



### విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌తో...

# పొంచి ఉన్న ప్రమాదం




**ఉదయగిరి డిసెంబర్ 28సూర్య న్యూస్** మండల కేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్ సమీపంలో ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తో ప్రమాదం పొంచి ఉందని ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత ట్యాంక్ బండు పనులు నూతనముగా చేపట్టిన కారణం చేత గతంలో ట్యాంక్ బండ్ పై అమర్చిన ట్రాన్స్ ఫార్మర్ గతంలో ఉన్న ఎత్తు తగ్గిపోయి ఇప్పుడు నేలమట్టానికి చారడంతో విద్యుత్తు తీగలు నేలకు తాగుతున్నాయి. ఇప్పుడు వస్తున్న వర్షాలు కారణంగా తీగలు నేలకు తగులుతున్నాయి అని, వాటి వలన ప్రమాదం పాదాచారులు, వాహనదారులు, మూగజీవులకు ప్రమాదం పొంచి ఉందని వాపోతున్నారు. అధికారులు ప్రమాదాన్ని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఐదు బుధవారాల ర్యాలీ కేశవ స్వామికి

# భక్తులు విరాళం

**ఆత్రేయపురం డిశంబర్ 28సూర్య న్యూస్ :** ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే ర్యాలి జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం






అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనుకాల స్త్రీ రూపం కలిగి నిత్యం పాదాల మధ్య నుండి గంగ ప్రవహిస్తూ ప్రపంచంలోనే అత్యద్భుతమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అలాగే ఆలయాన్ని దర్శించుకున్న నరసారావుపేట కు చెందిన బి. వెంకటేశ్వరరావు జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని అన్నదాన పథకమునకు రూ.5,116 లు ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ ఈ ఓ భాగవతుల వెంకటరమణమూర్తి అర్చక స్వాములతో దాతలకు ఆశీర్వచనం చేయించి,శ్రీస్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

# ప్రమాదపుటంచుల్లో పడవ ప్రయాణాలు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్28 సూర్యన్యూస్** కృష్ణా నదిలో భద్రత లేని పడవ ప్రయాణాలతో ప్రజల్లో భయాందోళనలు చెందుతున్నారు. నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం రామన్నపేట వద్ద రామన్నపేట, తాడువాయి పడవ యజమానులు తన స్వార్థం కోసం భద్రత లేకుండా పడవ నడుపుతున్న వైనం ఆప్రాంత ప్రజలకు దడ పుట్టిస్తోంది.కృష్ణా ఆవలి తీరంలో ఉన్న గ్రామాలకు త్వరగా చేరుకోవాలన్న ఆతురతను ఆసరాగా చేసుకుని పడవ యజమానులు భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నట్లు సమాచారం.అధికారులు కూడా సరిఅయిన శ్రద్ధ చూపట్లేదని ఆరోపణలు వినవస్తున్నాయి.పడవలో ప్రయాణించే వారికి భద్రత నిమిత్తం సేఫ్టీ జాకెట్స్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత పడవ యాజమాన్యనిదే అయినప్పటికీ ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్నారు.పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తూ ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడుతున్న పడవ యాజమాన్యం పై చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు.గతంలో పర్మిషన్ లేకుండా పడవలు నడపటం వలన ఎన్నో ప్రాణాలు నీటిలో కలిసిపోయిన సంఘటనలు ఉన్నాయి.





అనుమతులు లేకుండా పడవలు తిప్పటం వలన ప్రమాదాలు జరిగినప్పుడు ఒక్క రూపాయి అయినా ప్రభుత్వం నుండి ఇన్సూరెన్స్ వస్తుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ అధికారులు అనుమతులు లేకుండా నాటు పడవలు నడుపుతుంటే వారిపై కేసులు ఎందుకు నమోదు చేయటం లేదు?నాటు పడవకు కావాల్సిన ఇన్సూరెన్స్, ఫిట్నెస్ ఎటువంటి లైసెన్స్ పత్రాలు లేకుండా లాభమే ధ్యేయంగా నాటు పడవలు నడుస్తున్నాయి. అధికారులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు మేము ఆపేది లేదంటూ రామన్నపేట,తాడువాయి గ్రామాల పడవ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.దీనిపై జిల్లా మండలాధికారులు తక్షణమే చొరవ తీసుకుని, వీరిని అరికట్టకపోతే అనేక ప్రాణాలు కృష్ణా నదిలో కలిసిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముందుగానే ఎటువంటి ప్రాణాపాయము జరగకముందే అధికారులు తగిన చర్యలు తీసుకుంటే మంచిదని ప్రజలు కోరుకుంటున్నారు.

# బేటీ బచావో బేటీ పఢావో

**రుద్రవరం డిసెంబర్ 28 సూర్య న్యూస్** ఆదర్శ పాఠశాల కళాశాల ఆవరణలో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం లో భాగంగా ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా ప్రతాప్ జెండర్ ఈక్వాలిటీ మీద అవగాహన చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పఢావో యొక్క లక్ష్యాలుదేశంలోని పౌరుల ఆలోచనా ధోరణిని మార్చే సమయంలో బాల బాలికలు అందరూ సమానమే.ఎక్కువ తక్కువ ఏమి లేదు , కష్ట పడి బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించుకుందాం వారిని ప్రోత్సహించి,బాగా చదువు చెప్పించి, ఉన్నత విద్య బుద్దులు నేర్పించి మంచి పౌరులు గా తీర్చి దిద్దాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పలు గ్రామలలో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహణ

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పరిధిలోని పలు గ్రామాలలోపశు సంవర్ధక శాఖ,పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిభిరం నిర్వహించి గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు వైద్యం నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది.ఈ శిభిరంలో యాద్గార్ పల్లి, కాల్వపల్లి గ్రామాలనుండి పలు వురు రైతులు వ్యాధుల బారిన పడిన పశువులకు వైద్యం చేయించడం జరిగింది. గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్సలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 25 పశువులకు వైద్యంతో పాటుగా 86 దూడలకు నట్టల నివారణగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాయం ఉపేందర్ రెడ్డి మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, అప్పనబోయిన వెంకటమ్మ ఎంపీటీసీ యాద్గార్ పల్లి,జిట్టబోయిన వెంకన్న మాజీ వార్డ్ మెంబర్,దుండిగల సతీష్,పశు వైద్యాధికారులు డా.జ్ఞానేశ్వర్ ప్రసాద్,ఏడి.డా.శంకర్ రావు,డా.జ్ఞానేశ్వర్ ప్రసాద్, డా.దుర్గారమాదేవి, జానిసాషా, నజీర్, సుభాన శ్రీకాంత్, నారాయణ, శివారెడ్డి, గోపాల మిత్రసూపర్వైజర్ లు వెంకటరెడ్డి,సందీప్,ప్రభాకర్, నాగమణిలు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పరిధిలోని ఎస్జీటీలకు పదోన్నతులు



**నెల్లూరు డిసెంబర్ 28సూర్య న్యూస్** మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ యాజమాన్యం పరిధిలో నిర్వహిస్తున్న ఆయా పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించి పదోన్నతులు కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 11 మంది, కావలి, గూడూరు ముగ్గురికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తూ పత్రాలు అందజేశారు.

### రూ.110 కోట్లతో మినీ గోకులాలు,

# సీసీ రోడ్లు: డ్వామా పీడీ

**నెల్లూరు డిసెంబర్ 28సూర్య న్యూస్** జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 110 కోట్ల రూపాయలతో మినీ గోకులాలు, సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నట్లు డ్వామా పీడీ గంగాభవాని తెలిపారు. జిల్లాలో రూ.30 కోట్లతో 1125 మినీ గోకులాల నిర్మాణం, రూ.80 కోట్లతో 1121 సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయన్నారు. నాణ్యత లేకుండా పనులు చేపడితే బిల్లులు చెల్లించడం జరగదని ఆమె హెచ్చరించారు



## ఈ నెల 31న ముందస్తు పెన్షన్ల పంపిణీ

మాట్లాడుతున్న ఎంపీడీవో భాగ్యలక్ష్మి



**రుద్రవరం డిసెంబర్ 28 సూర్య న్యూస్** ఈనెల 31వ తేదీన ముందస్తు పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ జనవరి 1,వ తేదీ నూతన సంవత్సరం వేడుకలు ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ కార్యక్రమము ఒకరోజు ముందుగానే పంపిణీ డిసెంబర్ 31 వ తేదీన పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఈ విషయమును ఆయా గ్రామాల లో పెన్షన్ దారులకు దండోరా మరియు టామ్ టామ్ ద్వారా తెలపాలన్నారు. 30 తేదీన పింఛన్లకు సంబంధించిన పెన్షన్ మొత్తమును డ్రా చేసుకొనవలసినదిగా ఎంపీడీవో తెలిపారు.

## ప్రభుత్వ హౌసింగ్ లే అవుట్ మౌలిక సదుపాయాలు కల్పించాలి :జిల్లా కలెక్టరు ప్రశాంతి

**రాజమహేంద్రవరం /కొవ్వూరు డిసెంబర్ 28 సూర్య న్యూస్:** ప్రభుత్వ లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించడం కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.శనివారం సాయంత్రం కొవ్వూరు స్పెక్ లేఅవుట్ లో ప్రభుత్వం పంపిణి చేసిన ఇండ్ల స్థలాలలో గృహ నిర్మాణ పనులు చేపట్టడం, లే అవుట్ లో మౌలిక సదుపాయాలు పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం అందచేస్తున్న ఆర్థిక చేయూత నివ్వడం తో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు అదనపు ఋణ సౌకర్యం కల్పించడం జరుగుతోందని అన్నారు. ఆమేరకు బ్యాంకర్ల తో మాట్లాడడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వ లే అవుట్ లో నీటి వసతి, రహదారులు, శానిటేషన్ నిర్వహణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కలెక్టరు వెంట ఆర్డీవో రాణి సుస్మిత, హౌసింగ్ ఇన్చార్జి పిడి, కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఎస్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నాడు జగన్ చేసిన అవినీతే విద్యుత్తు చార్జీల భారం

## లక్షా ఇరవై తొమ్మిది వేల కోట్ల రూపాయల భారం జగన్ అవినీతి వల్లే : ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట డిశంబర్ 28సూర్య న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ నాడు చేసిన అవినీతి విద్యుత్తు వ్యవస్థను నాశనం చేయడమే కాక ప్రజలపై చార్జీల భారం పడిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.వాడపాలెం కార్యాలయం జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ అవినీతి,అసమర్థతతో లక్షా ఇరవై తొమ్మిది వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఆరోపించారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీ పీ ఏ) ద్వారా 25 సంవత్సరాలకు యూనిట్ విద్యుత్తు ధర 4.86 రూపాయలకు సరఫరా చేసేలా ఒప్పందం చేసుకుంటే దాన్ని నిర్వీర్యం చేసి జగన్ అవినీతి కోసం కొత్త దారులు తొక్కారని అన్నారు.గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎనిమిది సార్లు పైగా విద్యుత్ చార్జీలు పెంచారని గుర్తు చేశారు.2019-14 లో వినియోగదారులపై విద్యుత్తు చార్జీల భారం 32 వేల 166 కోట్ల రూపాయల భారం పడిందని చెప్పారు.విద్యుత్తు సంస్థలపై పెరిగిన అప్పులు 49 వేల 596 కోట్ల రూపాయల అప్పులు పెరిగాయని తెలిపారు.జగన్ అవినీతి అసమర్థతతో వీ టీ పీ



ఎస్,కృష్ణపట్నం ధర్మత్ ప్లాంటు ఏర్పాటులో జాప్యంతో 12 వేల 818 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. పోలవరం హైడ్రా ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ జాప్యంతో 4 వేల 737 కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు.స్వల్పకాలిక విద్యుత్తు కొనుగోళ్ల వల్ల 2 వేల 691 కోట్ల నష్టం అని ఏడాదికి 7 వేల మెగావాట్ల సోలార్ పవర్ (సెకీ) 3 వందల 85 కోట్ల రూపాయల నష్టం వచ్చిందన్నారు.అప్పులపై వడ్డీ భారం 10 వేల 892 కోట్ల రూపాయల నష్టమన్నారు.ఏపీ డిస్కంలు,ఏపీపీడీసీఎల్ నిర్వహణ వైఫల్యంతో 9 వేల 618 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపారు.జెన్ కో విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల 3 వేల 135 కోట్ల రూపాయల నష్టం జరిగిందని సత్యానందరావు అన్నారు.జగన్ చేసిన అవినీతి పాపం%ౌ%జనం నెట్టినా,అవినీతి చేసి ఆ పాపాన్ని జనం నెత్తిన వేసిన జగన్ నేడు కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నిందించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గిల్లేసి జోల పాడిన చందాన జగన్ రెడ్డి మాటలు ఉన్నాయన్నారు. రోడ్డెక్కి అరిచి గోల చేసినా,ధర్నాలు చేసినా విద్యుత్ చార్జీలు భారం జగన్ పాపమే అని ప్రజలు ప్రజలకు తెలుసునని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.ఈ సమావేశంలో కంఠంశెట్టి శ్రీనివాస్,ముత్యాల బాబ్జీ,పల్లి కుమార్ రాజా(ఏసు),పెచ్చెట్టి చిన్నారావు,బీర ఇసాక్,బండారు వీరబాబు,నాగిరెడ్డి సత్యనారాయణ, దూనబోయిన నారాయణ, ఐరెడ్డి రామారావు,సురవరపు రాంపండు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఆధునిక సాంకేతికతతో సత్వర నేర నియంత్రణ

**నందిగామ ఏసీపీ తిలక్**

**జగ్గయ్యపేట డిసెంబర్ 28 సూర్యన్యూస్** ఆధునిక సాంకేతికత ఆధారంగా సత్వరమే నిఘా,నియంత్రణ సాధ్యమవుతున్నాయని నందిగామ ఏసీపీ ఏజీబి తిలక్ అన్నారు.పోలీసు




స్టేషన్ల వార్షిక తనిఖీలో భాగంగా ఏసీపీ శనివారం జగ్గయ్యపేటకు వచ్చారు.ఈ సందర్భంగా సిఐ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు.ఆధునిక టెక్నాలజీ ద్వారా నేర నియంత్రణ మరింత పటిష్టవంతమవుతందని అన్నారు.డ్రోన్ టెక్నాలజీ అందుకోసమే అన్నారు.ఇసుక రాష్ట్ర సరిహద్దులు దాటకుండా గట్టి నిఘా ఉంచామని,గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు.ఆలాగే పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణపైనే కాకుండా,రోడ్డు భద్రతపై కూడా చర్యలు చేపట్టామని,హెల్మెట్ వాడకంపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.వాహనదారుల జరీమానాల చలానాలు వెంటనే చెల్లించేందుకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.విద్యార్థులు, యువత గంజాయి బారిన పడకుండా అవగహానా కల్పించడంతోపాటు,మైనర్ల డ్రైవింగ్,ట్రిపుల్ డ్రైవింగ్ లాంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఏసీపీ తెలిపారు.జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు ఏసీపీతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 55 వ
# ఆవిర్భావ దినోత్సవం



**ఆలూరు డిసెంబర్ 28 సూర్య న్యూస్:** విద్యారంగ సమస్యలపై ఎస్ ఎఫ్ ఐ నిరంతర పోరాటాలు చేస్తుందని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని డివైఎఫ్ఐ నాయకులు మైన ,ఎస్ ఎఫ్ ఐ నాయకులు గోవర్ధన్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆలూరులోని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఎస్ ఎఫ్ ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఎగరవేశారు.ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం ఎస్ ఎఫ్ ఐ పోరాటాలు చేస్తుందన్నారు.

## అంబేద్కర్ నాలుగవ మండల స్థాయి
# క్రికెట్ టోర్నమెంట్



**అశ్వాపురం డిసెంబర్ 28 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని అంబేద్కర్ నగర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో జరుగుతున్న అంబేద్కర్ నాలుగవ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా అంబేద్కర్ 11 వర్సెస్ జూనియర్ ప్రభుత్వ కళాశాల మధ్య జరిగిన మ్యాచ్లో అంబేద్కర్ లేవన జట్టు విజయం సాధించింది.ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎన్నికైన కొమ్ము బాబుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందిస్తున్న రాయల రాజేష్. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ టోర్నమెంట్ నిర్వాహకులుకొమ్ము మహేష్, మురుకుపూడి నాగరాజ్, ఆంబోతు సురేష్, గ్రామ పెద్దలుకొమ్ము ఎంకన్న,కంచర్ల రవి,మేకల అంజిబాబుతదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో
# దుప్పట్లు పంపిణీ

**చిలకలూరిపేట డిసెంబర్ 28సూర్య న్యూస్** జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు ప్రక్కన నిద్రిస్తున్న అభాగ్యులకు





చలిని నుండి రక్షణ పొందటానికి దుప్పట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టౌన్ ఎస్సై చెన్నకేశవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గార్డ్స్ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ఎన్నార్టీసెంటర్, కళామందిర్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్లో నిద్రిస్తున్న దాదాపు 40 మందికి దుప్పట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై హరిబాబు, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు (మాజీ ఏజిపి) దాసరి చిట్టిబాబు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పమిడి రాజకుమార్, సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, నలమాల దానయ్య, న్యాయవాది ఇనంగంటి శివ నాగరాజు , వడ్లన చంద్రం, జ్జెర్రిపోతుల బుల్లిబాబు, , దార్ల బుజ్జిబాబు , బత్తుల విక్రమ్ , షేక్ బాజీ, దొడ్డ వసంతరావు, గుంజి వీరాంజనేయులు, కుల్లి రాజా, పలతోటి వినయ్ కుమార్, తదితరులున్నారు.

## కూరగాయల హోల్ సేల్ షాప్ ను
# ప్రారంభించిన ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** నంద్యాల స్థానిక నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ షాపులలో మార్కెట్ ప్రసాద్ , దిలీప్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన టి రామన్న అండ్ సన్స్ కూరగాయల హోల్ సెల్ అండ్ రిటైల్ షాపును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారంగంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని అభివృద్ధి చెందడం ద్వారా వారి ఆర్థిక వనరులు పెరుగుతాయని అన్నారు ఈరోజు మార్కెట్ ప్రసాద్ నూతనంగా హోల్ సెల్ అండ్ రిటైల్ కూరగాయల షాపును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని వీరు ఇలాగే దిన దినాభివృద్ధి చెందాలన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుంకన్న , బ్యాంకు తిమ్మయ్య , సాయిరాం , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





## 2000 టీడీపీ సభ్యత్వాలు మైలు రాయిని చేరుకోనున్న
# అన్నదేవరపేట గ్రామం

**తాళ్ళపూడి డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** కొద్ది సమయంలో 2000 టీడీపీ సభ్యత్వాలు మైలు రాయిని చేరుకోనున్న టీడీపీ యువ గళం ప్రతి రోజు బాధ్యతగానే ఉంటూ ఏ రోజు



| ...mbly ...me | Payment Type | Date Of Registration |
|---|---|---|
| ...VVUR | Online | December 28th 2024, 5:48:55 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:46:41 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:44:02 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:41:32 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:40:03 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:35:23 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:28:52 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:44:27 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:41:36 pm |
| ...VVUR | Online | December 28th 2024, 5:38:44 pm |

బాధ్యత మరువదు ఈ టీడీపీ యువగళం ఈ రోజు అనగా 28/12/24 న సాయంత్రం నుండి అన్నదేవరపేట గ్రామంలో టీడీపీ యువ గళం పర్యవేక్షణలో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా టీడీపీ యువగళం సభ్యులు అన్నదేవర పేట గ్రామంలో టీడీపీ సభ్యత్వాలను నమోదు చేయించటం జరుగుతుంది టీడీపీ సభ్యత్వ ముఖ్య లక్ష్యాలు పేద ప్రజలకు అండగా నిలబడటంనూతన ప్రభుత్వ పథకాలు యొక్క సమాచారంప్రభుత్వం తో నేరుగా ప్రతి సభ్యుడిని భాగస్వామ్యం చెయ్యటం ఇవన్నీ టీడీపీ సభ్యత్వంతోనే సులభతరం అవుతుంది అందుకే టీడీపీ యువ గళం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది ప్రతి ఒకరు టీడీపీ సభ్యత్వం తీసుకోండి ప్రభుత్వానికి సంభందించి అన్ని విభాగాల్లో మీరు కూడా భాగస్వామ్యం కండి అంటు టిడిపి యువగళం నాయకులు కాకర్ల సత్యంద్ర ప్రసాద్ తెలిపారు .

## రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో
# 226 రేషన్ డీలర్ల నియామకం ప్రక్రియ

**ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 28సూర్య న్యూస్:** డివిజన్ పరిధిలో రేషన్ కార్డులు సర్దుబాటు వలన ఏర్పాటు చేస్తున్న, ఖాళీలు ఏర్పడిన చౌకధరల దుకాణాల శాశ్వత ప్రాతిపదికన డీలర్లు నియామకం చేపట్టడం జరుగుతున్నట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ప్రస్తుతం డీలరు రాజీనామా, మరణము వలన



ఇప్పటివరకు గుర్తించిన ఖాళీలను మరియు రేషను కార్డుల సర్దుబాటు వలన క్రొత్తగా ఏర్పడిన ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియమించుటకు గాను ఈ కార్యాలయ నోటిఫికేషన్ డి/1753/2024, తేది.28.12.2024న జారీ చేయడం జరిగిందన్నారు. సదరు డీలర్ల ఎంపిక వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా జరుగుననీ తెలియ చేశారు.కావున ఆసక్తి గల అభ్యర్ధుల నోటిఫికేషన్ లో పొందుపరచిన నిబంధనలకు లోబడి తమ దరఖాస్తులను సంబంధిత తహాశీల్దారు వారి కార్యాలయం నందు గానీ లేదా రాజమహేంద్రవరం రెవిన్యూ డివిజనల్ అధికారి (సబ్ కలక్టరు) వారి కార్యాలయం, గోదావరి రైల్వే స్టేషను దగ్గర, రాజమహేంద్రవరం నందు గానీ నేరుగా ది.08.01.2025న సాయంత్రం గం.5.00ల లోపు అందచేయవలెను. నోటిఫికేషన్ వివరములు అని మరియు దరఖాస్తు కావలసిన వారు సంబంధిత తహాశీల్దారు వారి కార్యాలయములో కానీ లేదా సబ్ కలక్టరు వారి కార్యాలయం, రాజమహేంద్రవరం వారి కార్యాలయములో పని పొందవచ్చుననీ తెలియ చేశారు. మండలాలు వారీగా రేషన్ షాపుల వివరాలు నోటీసు బోర్డ్ లో ప్రదేశించినట్లు ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయునికి 3.9 కేజీల
# వెండి నాగపడిగే వితరణ

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ**

**నంద్యాల /పాణ్యం డిసెంబర్ 28 సూర్య న్యూస్** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 3కేజీల 900గ్రాముల



వెండి నాగపడిగెను శనివారం భక్తులు వితరణ జేసినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. బనగానపల్లె పట్టణమునకు చెందిన మేడం వెంకటసుబ్బమ్మ కుమారుడు సురేంద్రశెట్టి, సతీమణి సుప్రదీప్తి, రాఘవేంద్ర, శ్వేత, రాజేష్, రమ్య కుటుంబ సభ్యులు వారికి శ్రీ స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా సుమారు 4లక్షల విలువ గల 3కేజీల 900గ్రాముల వెండి నాగపడిగెను విరాళంగా ఆలయ అధికార సిబ్బందికి సమర్పించారు. వారికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి ప్రసాదము అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరంటు మోటారులో కోడె నాగు


**జగ్గయ్యపేట డిసెంబర్29 సూర్యన్యూస్ :** పట్టణంలోని ఆర్టీఓ ఆఫీస్ వెనుక భాగంలో ఒక గృహంలో విద్యుత్ మోటరు లో దాగివున్న కొండ నాగుపాము చూసి గృహ యజమాని



మండిపూడి శ్రీనివాస్ రావు స్నేక్ క్యాచర్ సుధాకర్ కు ఫోన్ చేశారు.సుధాకర్ వెంటనే వచ్చి కొండ నాగుపామును చాకచక్యంగా పట్టుకున్నాడు.దీంతో యజమాని తోబాటు,అక్కడి నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు.జన సంచారం లేని అటవి ప్రాంతంలో నాగుపామును సుధాకర్ వదిలేసాడు.పాములు ఎవరికైనా కనిపిస్తే తనకు తెలియజేస్తే పట్టుకుంటానని స్నేక్ క్యాచర్ సుధాకర్ తన సెల్ నెంబర్ 8790443097 తెలియజేశారు.

## మదాసీ, మధారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవోద్దంటూ...
# తహాశీల్దార్ కార్యాలయం వద్ద దళిత సంఘాల ఆందోళన

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 28 సూర్య న్యూస్:** మదాసీ కురువ , మదారి కురువ సామాజిక వర్గాలను కుల గణనలో ఎస్సీ లుగా నమోదు చేయవద్దంటూ శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రామాంజనే యులు మరియు మాల మహానాడు నాయకులు మహానంది ఆధ్వర్యంలోదళిత సంఘాలు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టాయి.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది,పత్తికొండ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎల్లప్ప మాట్లాడుతూ హొలగుంద మండలంలో అధికంగా కురువ సామాజిక వర్గానికి చెందిన వారిని సచివాలయల్లో ఎస్సీ లుగా నమోదు చేయడం వల్ల దళితులు



ఆ న్యాయానికి గురి అవుతున్నారన్నారు.అన్ని రంగాల్లో ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న కురువలను ఎస్సీ లుగా ఎలా పరిగణిస్తారని మండిపడ్డారు. తక్షణమే ఈ ప్రక్రియను నిలిపివేసి ఎవరైతే మాదాసి కురువ, మదారి కురువ లు ఎస్సీ ధ్రువీకరణ సర్టిఫికెట్లు తీసుకున్నారో విచారణ జరిపి వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి ధృవీకరణ సర్టిఫికెట్ ఇచ్చిన అధికార్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాహాసిల్దార్ విజయకుమార్ కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమం లో దళిత సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, జాన్, వీరేష్,బెట్టింగ్ రాజ్,కళ్యాణ్,రామాంజినేయులు, తదితర దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 29 డిసెంబర్, 2024

### మద్దిలేటి నరసింహ స్వామి హుండీ

# ఆదాయ లెక్కింపు

**బేతంచెర్ల/రంగాపురం డిసెంబర్ 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ఆర్ఎస్ రంగాపురం గ్రామాన వెలిసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం,లక్షణాధిమంది భక్తుల ఆరాధ్య




దైవం శ్రీ మద్దిలేటి నరసింహస్వామిని శనివారం నాడు అధిక సంఖ్యలో భక్తులు హాజరై దర్శించుకున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఉప కమిషనర్ ఎం.రామాంజనేయులు తెలిపారు. స్వామివారి దర్శనార్థం అధిక సంఖ్యలో హాజరై అభిషేకాలు గండ దీపాలు పుట్టు వెంట్రుకలు తలనీలాలు వంటి మొక్కులు భక్తులు చెల్లించుకున్నారని, తద్వారా దేవస్థానమునకు స్వామివారి సేవ టికెట్లు,లడ్డు ప్రసాదం,కేశఖండనం, రూము బాడుగలు విరాళాలు మొదలగు వాటి ద్వారా రూ.5,33,095/- ఆదాయం వచ్చిందని,ఇందులో తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరానికి చెందిన కమ్మరి బ్రహ్మయ్య ఆచారి కుమారుడు, కమ్మరి విష్ణు దేవస్థాన అభివృద్ధి నిమిత్తం అక్షరాల 2 లక్షల రూపాయలు విరాళంగా సమర్పించారని తెలియచేశారు.

# జగన్ అవినీతి వల్లే విద్యుత్ చార్జీల పెంపు

### చార్జీలు పెంచింది మీరే ధర్నాలు చేసేది మీరేనా

### ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు

**పత్తికొండ డిసెంబర్ 28సూర్య న్యూస్** ఐదేళ్ల పాలనలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32 వేల కోట్ల విద్యుత్ బారం మోపిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి



జగన్మోహన్ రెడ్డి దేనని ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్తు ప్లాంట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్తు ఉత్పత్తి చేయకపోవడం, విద్యుత్ సరఫరా చేసే ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వంటి ఎన్నో కారణాలతో విద్యుత్ కొరత ఏర్పడగా అధిక ధరలకు వేరే రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేసి జగన్ ప్రజలపై 32 వేల కోట్ల అదురుబరాన్ని మోపాడు అన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్థలపై అప్పులు, అప్పులకు వడ్డీలు ఇతరత్రా కారణాలకు సంబంధించి మొత్తం పై రూ 1,29,503 కోట్లు విద్యుత్ పైనే జగన్ ఖర్చు చేసాడు అన్నారు. ఉమ్మడి రాష్ట్రాలు విడిపోయాక 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరతతో 2014లో చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. 2019 వరకు ఐదేళ్ల పాలనలో విద్యుత్ లోటును అధిగమించి 2019లో వైసీపీ ప్రభుత్వానికి మిగులు విద్యుత్ అందించడం జరిగిందన్నారు. తప్పుడు నిర్ణయాలతో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిన జగన్మోహన్ రెడ్డి నేడు టిడిపి వల్ల విద్యుత్ చార్జీలు పెరిగాయి అంటూ ధర్నాలకు పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు.

### ఉపవర్గీకరణ కమిషన్ కు మాల ఉద్యోగుల సంఘం

# వినతిపత్రం సమర్పణ

**ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బేతాళ సుదర్శనం, బేతాళ నాగరాజు, పీవీ సుబ్బారావు, సాయి రాజు, కృపారావు ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల బృందం ఉపవర్గీకరణ కమిషన్ అధ్యక్షుడు రాజీవ్ భార్గవ, ఐఏఎస్ (రిటైర్డ్) ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా కమిషన్ ముందు అన్ని ముఖ్యమైన అంశాలను వివరించేలా ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ముఖ్యంగా 1. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా సబ్ క్లాస్సిఫికేషన్ చేయాలి: షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణకు సంబంధించిన సుప్రీంకోర్టు తీర్పులు మరియు మార్గదర్శకాల ప్రకారం కమిషన్ తన నిర్ణయాలను కొనసాగించాలని కోరారు.శరాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం, షెడ్యూల్డ్ కులాల జాబితా మార్పులు రాష్ట్ర ప్రభుత్వాధికారంలో లేవని, ఇవి పార్లమెంట్ పరిధిలో ఉన్నాయి. 2. జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 90 రద్దు: వాలంటీర్లతో సర్వే చేసిన సమాచారంతో సభ క్లాస్సిఫికేషన్ ఎటువంటి పరిస్థితుల్లో చేయరాదు. ఈ జీవో రాజ్యాంగ పరమైన విలువలకు విరుద్ధమని, దానిని తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. 3. వివిధ చారిత్రక, రాజ్యాంగ కారణాలు: చారిత్రకంగా అన్ని షెడ్యూల్డ్ కులాలు సమానంగా వెనుకబాటుగా ఉన్నాయని, వాటిని ఉపవర్గీకరించడం ఆవశ్యకత లేదని వివరించారు..సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, ఎటువంటి ఉపవర్గీకరణకు సరైన డేటా లేకుండా నిర్ణయం తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని వివరించారు. 4. ఒక వ్యక్తిగత విచారణ (పర్సనల్ హియరింగ్): కమిషన్ ముందు తమ అభిప్రాయాలను వినిపించేందుకు వ్యక్తిగత విచారణకు అవకాశం ఇవ్వాలని ప్రత్యేకంగా కోరారు. సంతకాల పత్రాల జోడింపు: సంఘంలోని సభ్యులు కుటుంబరావు, ఆనంద్ కుమార్, కర్ర ప్రసాదు సేకరించిన సంతకాల పత్రాలను వినతిపత్రానికి జోడించి సమర్పించారు.

### పెంచిన విద్యుత్ ఛార్జీలు...

# వెంటనే తగ్గించాలి

**బొబ్బిలిలో భారీ ర్యాలీ ద్వారా నిరసన తెలియజేసిన వైసీపీ శ్రేణులు**

**పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే శంబంగి.**

**బొబ్బిలి :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల వ్యవధిలోనే రెండు పర్యాయాలు విద్యుత్తు చార్జీల బాదుడుపై,విజయనగరం జిల్లా,బొబ్బిలి వైసీపీ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు ఆధ్వర్యంలో, వైయస్ఆర్ సీపీ పోరుబాట కార్యక్రమం భారీ స్థాయిలో జరిగింది.బొబ్బిలి వైసిపి కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి, వాటర్ ట్యాంక్ మీదుగా,కోవెల సెంటర్ మీదుగా,ఎన్టీఆర్ బొమ్మ జంక్షన్ మీదుగా,అంబేద్కర్ జంక్షన్ మీదుగా,విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది.ర్యాలీ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను నమ్మించి,చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు.ఆరు నెలల కాలంలోనే రెండు పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి,15 వేల కోట్ల పైగా ప్రజాధనాన్ని లూటి చేశారని విమర్శించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే శంబంగి ప్రజలను ఉద్దేశించి కొద్దిసేపు మాట్లాడారు.చంద్రబాబు నాయుడు అలవు కాని అనేక హామీలు ఇచ్చి,అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు.అధికారములోనికి వస్తే,విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఆనాడు ఆయన ప్రకటించారని అన్నారు. వినియోగదారున్ని విద్యుత్ తయారు చేసే స్థాయికి తీసుకెళ్తానని ప్రగల్భాలు పలికారని అన్నారు.రెండుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి,15 వేల కోట్ల పైగా భారాన్ని ప్రజలపై ఈ ప్రభుత్వం మోపిందని అన్నారు.ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ సరఫరా ఫ్రీగా గతంలో ఇచ్చే వారిని,ఇప్పుడు దానిని కూడా నీరు గార్చి,ఏరియర్స్ తో సహా వారి వద్ద నుంచి వసూలు చేస్తున్నారని విమర్శించారు.ట్రూ అప్ ఛార్జీల పేరుతో,ప్రజల వద్ద నుంచి వేలకు వేలు వసూలు చేస్తున్నారని అన్నారు.సూపర్ సిక్స్ పేరుతో,అనేక పథకాలను ప్రవేశపెట్టి,వాటిని అమలు చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారని అన్నారు.బొబ్బిలిలో కూడా ఎలా అభివృద్ధి జరగడం లేదని అన్నారు.

# కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి చిరునామా ఎమ్మెల్యే బండారు

**మట్టి దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే పార్క్ ధ్వంసం విషయాన్ని చెబుతున్న మాజీ ఎమ్మెల్యే చిర్ల...ధ్వజమెత్తిన కూటమి నాయకులు**

**రావులపాలెం డిశంబర్ 28 సూర్య న్యూస్ :** మండలం కొమరాజులంక గ్రామంలో పార్కు మాటున మట్టి దోపిడీ జరిగిన విషయం అందరికీ తెలిసిన విషయమేనని కూటమి నాయకులు ధ్వజమెత్తారు. శనివారం పత్రిక విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కూటమినాయకులు ధ్వంసం చేసినట్లు వైసిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గరెడ్డి ఆరోపించడం ప్రచార ఆర్భాటం కోసమే అని అన్నారు. వస్తున్న ఆరోపణలను తప్పు దోవ పట్టించడంలో మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి వెన్నతో పెట్టిన విద్య లాంటిదని,వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి విశ్వరూప్ ను సైతం తప్పుదోవ పట్టించి, పార్కుని చూపించి ధ్వంసం అయినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం లో కొత్తపేట నియోజకవర్గం అభివృద్ధికి , ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిరునామా అని గుర్తు చేశారు.మూడు దశాబ్దాలుగా అభివృద్ధిని పరుగులు పెట్టించిన ఘనత సత్యానంద రావు కే చెందుతుందని అన్నారు. విధ్వంసం అంతే ఏమిటో గత ఐదు సంవత్సరాల వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని చూసామని అలాంటి ప్రభుత్వాన్ని మళ్లీ చూడకూడదని ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నెగ్గించారని గుర్తు



చేశారు. అభివృద్ధి పనులు శంకుస్థాపన అంటూ కొన్ని పనులను అర కొరకు పనులు చేసి శిలాఫలకాలికే పరిమితం చేసిన ఘనత జగ్గిరెడ్డికే చెందుతుందన్నారు. తిమ్మిని బమ్మి చేయాలనే దురుద్దేశంతో లేని వాటిని ప్రచారం చేస్తూ జగ్గిరెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి తప్పుదోవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అమలాపురం తెలుగు యువత చిలువూరి సతీష్ రాజు, రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ గుత్తుల పట్టాభి రామారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పాఠశాల అభివృద్ధి కోసం...

# 40 వేల రూపాయలు వితరణ

**యాడికి డిసెంబర్ 28 సూర్య న్యూస్** మండలంలోని వేములపాడు గ్రామం లో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు వర్షం వచ్చినప్పుడు విద్యార్థులు



పడుతున్న ఇబ్బందులు గమనించి పాఠశాల అభివృద్ధి పనులలో భాగంగా చుక్కలూరు రామచంద్రా రెడ్డి సుమారు ?40,000/- ఖర్చుతో పాఠశాల ఆవరణమంతా నల్లబండలు వేయించడం జరిగింది. దీనివల్ల పాఠశాల ఆవరణలో వర్షం వచ్చినప్పుడు నీరు నిలబడకుండా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని పాఠశాల అభివృద్ధి కోసం సహాయం చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ మరియు విద్యార్థుల తల్లిదండ్రుల తరపున సి. రామచంద్రా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

### రాజానగరం ఎంపీడీవో కార్యాలయంలో

# డిసెంబరు 30 నజాబ్ మేళా

**తూర్పుగోదావరి /రాజానగరం డిసెంబర్ 28 సూర్య న్యూస్:** జిల్లా లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాజానగరం నియోజకవర్గం లోని ఎంపిడిఓ




కార్యాలయం ప్రాంగణంలో ఈ నెల 30వ తేదీన “జాబ్ మేళ” నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేరుమాళ్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో మూడు ప్రముఖ కంపనీలు హాజరుకానున్నట్లు తెలిపారు. వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి ఐ టి ఐ, డిప్లొమా , బి టెక్,యం బి ఎ, బి/యం /డి ఫార్మసీ , డిగ్రీ, ఇంటర్ పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన వివరించారు.ఆ రోజున నిర్వహించే “ జాబ్ మేళా” కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి , తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/ user-registration నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు “జాబ్ మేళా” కు రెజ్యూమెలతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో, సిద్ధపడి ఈనెల 30వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం రాజానగరం వద్దకు రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేరుమాళ్, జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు. మరిన్ని వివరాలకు “9988853335, 8712655686, 8790118349, 8790117279.” నంబర్ల ను సంప్రదించాలని సూచించారు.

### జిల్లాలో శనివారం 20 గ్రామాలలో

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**6వ తేదీ నుండి 28 వ తేదీ వరకు మొత్తం 6908 అర్జీలు స్వీకరణ**

**కర్నూలు డిసెంబర్ 28 సూర్య న్యూస్** జిల్లాలో శనివారం 20 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలంలోని తిప్పనూరు గ్రామం 07, నందవరం మండలంలోని మిట్టసోమాపురం గ్రామం 04, ఎమ్మిగనూరు మండలంలోని పార్నపల్లి గ్రామం 35,కోసగి మండలం లోని మూగలదొడ్డి గ్రామం 05, కౌతాళం మండలంలోని దోమల దీన్నే గ్రామం 02, వీరలదీన్నే గ్రామము 03,మంత్రాలయం మండలంలోని చిలకలడోన గ్రామం 04, పెద్ద కడుబూరు మండలంలోని కల్లుకుంట గ్రామం 33,, ఆదోని మండలంలోని బైచగేరి గ్రామం 04, ఎస్ కొండాపురం గ్రామం 03,హొలగుంద మండలంలోని హెబ్బూరు గ్రామం 10, కర్నూలు రెవెన్యూ డివిజన్లో ని ఓర్వకల్లు మండలంలోని సోమయాజుల పల్లె గ్రామం 26, కల్లూరు మండలంలోని పుసులూరు గ్రామం 05, వెల్దుర్తి మండలం లో ఎస్ పెరిముల గ్రామం 11, కర్నూలు రూరల్ లోని బసాపురం గ్రామం 14,పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని పత్తికొండ మండలం లోని చిన్నహుల్తి గ్రామము 11,తుగ్గలి మండలంలోని ఈదుల దొడ్డి గ్రామం 08,కృష్ణగిరి మండలం లోని అగవల్లి గ్రామము 63 ,ఆలూరు మండలంలోని కార్తికి గ్రామం 06, ఆస్పరి మండలంలోని చిగిలి గ్రామం 05, మొత్తము 20 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 259 అర్జీలను అధికారులు స్వీకరించారు.ఇందులో, ఇంటి స్థలాల కేటాయింపులకు గురించి 01, ప్రభుత్వ అసైన్మెంట్ భూముల కు సంబంధించినవి..04,22%ా% లో ఉన్న నిషిద్ధ భూముల జాబితా కు సంబంధించినవి..08,రీ సర్వే కు సంబంధించినవి..101,,మీసేవ గ్రీవెన్స్ కు సంబంధించినవి....,03, ఇనాం భూములకు సంబంధించినవి.01,ఆర్ఓఆర్ కేసులకు సంబంధించినవి...89,మానవ హక్కుల కమిషన్ కు సంబంధించినవి...08, రెవెన్యూ కు సంబంధించినవి....09,ఇతరములు...33, రోడ్ల వివాదాలకు సంబంధించి....02,మొత్తం 20 గ్రామాలకు కలిపి 259 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6 వ తేది 730 అర్జీలు,9 వ తేది 227 అర్జీలు,10 వ తేది 709 అర్జీలు,11 వ తేది 724 అర్జీలు,12 వ తేది 704 అర్జీలు,13 వ తేది 449 అర్జీలు.16 వ తేది196 అర్జీలు.17 వ తేది 378 అర్జీలు,18 వ తేది 324 అర్జీలు,19 వ తేది 512 అర్జీలు,20 వ తేది 261అర్జీలు,21వ తేది 372 అర్జీలు, 23 వ తేది 147 అర్జీలు,24 వ తేది 244 అర్జీలు,26 వ తేది 318 అర్జీలు,27 వ తేది 354 అర్జీలు, 28 వ తేది 259 అర్జీలు,మొత్తం ఇప్పటి వరకు 6908 అర్జీలను అధికారులు స్వీకరించడం జరిగింది.

# బందెల దొడ్డి ఆక్రమణను నిలువరించండి

**సామాజిక వేత్త కర్లపాటి**

**జగ్గయ్యపేట డిసెంబర్29 సూర్య న్యూస్** పట్టణ పరిధిలోని బందుల దొడ్డి ఆక్రమణను నిలువరించాలని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ ను ఇమెయిల్ ద్వారా కోరినట్లు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీకి గణనీయమైన ఆదాయాన్ని సమకూరుస్తూ, వీధులలో విచ్చలవిడిగా తిరిగే పశువులకోసం వాడుతున్న బందుల దొడ్డిని అన్యాక్రాంతం కాకుండా చూడవలసిందిగా




కలెక్టర్ ని కోరినట్లు ఆయన తెలిపారు.ఆక్రమణని ఉపేక్షించటం పారదర్శక, జవాబుదారిపాలన సూత్రాలకు విరుద్ధమని అన్నారు.స్థానిక ప్రభుత్వాలపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతారని కర్లపాటి అన్నారు.

# పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల డిసెంబర్ 28 సూర్య న్యూస్** జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యాటక మండలి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివియం చంద్రమౌళి, డిఈ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా ఫారెస్ట్ అధికారి నాగమునేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కొత్తగా సంత జూటూరును టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను ఆదేశించారు. సంత జూటూరు నుండి ఓంకారం, వైయస్సార్ స్మృతి వనం, నంద్యాల జిల్లాను కలుపుతూ టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవుకు బోటింగ్,



రెస్టారెంట్ నిర్వహణకు టెండర్లు పిలిచి ఖరారు చేయాలన్నారు. నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు పాత బకాయిల వసూళ్లకు చివరిసారిగా నోటీసులు ఇచ్చి చట్టపరంగా తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులలో బోట్లలో ప్రయాణానికి సంబంధించి తొమ్మిది రకాల అనుమతులు తీసుకోవాలని సంబంధిత అంశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సిద్దేశ్వరం నుండి సోమశిల సింగోటం జాతరకు బోట్లలో వెళ్తున్నారని అనుమతులు లేని బోట్లలో ప్రయాణం చేస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని సంబంధిత నిర్వాహకులను హెచ్చరించాలన్నారు. బిల స్వర్గం, వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఏపీ టీడీసిఅధికారులు ఆదేశించారు. ప్రతి టూరిజం ప్రదేశాలలో గిరిజనుల ఉత్పత్తుల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఏడు టూరిజం సర్క్యూట్ డెస్టినేషన్ లను వెబ్సైట్లో ఏపీటీడీసీ లింకుతో అనుసంధానం చేయాలన్నారు. గండికోట, అహోబిలం, ఓర్వకల్ ఎయిర్పోర్ట్ లో టూరిజం సర్క్యూట్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు